రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 84 | గురువారం 24 - 4 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 84 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 24 THURSDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00

వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన చంద్రబాబు..

అమరావతి: ఒంగోలులో నిన్న రాత్రి హత్యకు గురైన తెలుగుదేశం పార్టీ నేత వీరయ్య చౌదరి భౌతికకాయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ నివాళులర్పించారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చేరుకున్న సీఎం, వీరయ్య చౌదరి పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు .అనంతరం, వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వీరయ్య చౌదరి అంత్యక్రియల్లో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలుస్తోంది. అమ్మనబ్రోలుకు చేరుకున్న ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణ రెడ్డి, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పలువురు శాసనసభ్యులు, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు. వారు కూడా వీరయ్య చౌదరి భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, వీరయ్య చౌదరిని దారుణంగా హతమార్చారని వెల్లడించారు. కరడుగట్టిన నేరస్తుల కంటే దారుణంగా హత్య చేశారని, 53 చోట్ల కత్తిపోట్లు ఉన్నాయంటే ఎలా చంపారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. వారు భూమ్మీద ఉండేందుకు అనర్హులు... వారిని ఎట్టి పరిస్థితుల్లోనైనా పట్టుకుని తీరుతామని స్పష్టం చేశారు. ఇంత ఘోరానికి పాల్పడిన వ్యక్తులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని, తద్వారా వీరయ్య చౌదరి ఆత్మకు శాంతి కలిగేలా చేస్తామని చెప్పారు. వీరయ్య చౌదరి ఎంతో సమర్థుడైన నాయకుడని, పార్టీకి ఎన్నో సేవలు అందించారని చంద్రబాబు కొనియాడారు. లోకేశ్ తో పాటు పాదయాత్రలో 100 రోజుల పాటు తిరిగాడని గుర్తు చేసుకున్నారు. ఎవరికి కష్టం వచ్చినా ఆదుకునే వ్యక్తి... పిలిస్తే పలికే నేత వీరయ్య... ఇలాంటి వ్యక్తిని చంపేశారని, నిందితులను వదిలిపెట్టే ప్రశ్నే లేదని పునరుద్ఘాటించారు. నిందితులు ఎంత తెలివైనవాళ్లు అయినా ఎక్కడో ఒక చోట క్లూస్ వదిలిపెడతారని, వారు ఎక్కడున్నా గాలించి పట్టుకుంటామని అన్నారు. హంతకుల కోసం 12 బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు. ఈ మండలంలో టీడీపీకి 10 వేల ఓట్ల మెజారిటీ వచ్చిందంటే వీరయ్య చౌదరి సత్తా ఏంటో అర్థమవు తుందని అన్నారు. ఇటువంటి మంచి నాయకుడ్ని కోల్పోవడం బాధ కలుగుతుందని పేర్కొన్నారు. టీడీపీ అధికారంలో ఉండి కూడా ఇలాంటి ఘోరాలు జరుగుతుండడాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి హత్యా రాజకీయాలు చేసే వ్యక్తులకు ఒకటే హెచ్చరిక... మీరు కూడా కాలగర్భంలో కలిసిపోతారు జాగ్రత్త అంటూ వార్నింగ్ ఇచ్చారు.కార్యకర్తలు భయపడ్డొదని, ఓ కుటుంబ పెద్దగా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నేర రాజకీయాలు చేసే పరిస్థితి కనిపిస్తోందని, అలాంటి వారిని అందరినీ తుదముట్టించే వరకు ఈ పోరాటం ఆగదని చంద్రబాబు స్పష్టం చేశారు.

నేవీ అధికారి భౌతికకాయానికి నిబ్బరంగా సెల్యూట్ చేసిన భార్య...

న్యూఢిల్లీ : ఆ జంటకు పెళ్లయి వారం రోజులు కూడా కాలేదు. కొత్త జీవితాన్ని ఆనందంగా ప్రారంభించేందుకు హనీమూన్ కోసం కాశ్మీర్ వెళ్లారు. కానీ విధి వక్రించింది. ఉగ్రవాదుల రూపంలో మృత్యువు కాటేసింది. హనీమూన్‌లో ఉండగానే భర్త ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోవడంతో ఆ నవ వధువు గుండెలు పగిలేలా రోదించింది. భర్త శవపేటికను హత్తుకుని కన్నీరుమున్నీరైంది. అంతటి దుఃఖంలోనూ ఆమె ప్రదర్శించిన ధైర్యం, దేశభక్తి అందరినీ కదిలించింది. నిటారుగా నిలబడి, భర్తకు సెల్యూట్ చేసి, 'జై హింద్' అంటూ వీరనారిలా తుది వీడ్కోలు పలికింది.హర్యానాలోని కర్నాల్‌కు చెందిన వినయ్ నర్వాల్ (26) భారత నౌకాదళంలో లెఫ్టినెంట్‌గా పనిచేస్తున్నారు. ఏప్రిల్ 16న ఆయనకు హిమాన్షితో వివాహం జరిగింది. మూడు రోజుల తర్వాత ఏప్రిల్ 19న రిసెప్షన్ వేడుక నిర్వహించారు. అనంతరం సోమవారం (ఏప్రిల్ 21) నవ దంపతులు హనీమూన్ కోసం కాశ్మీర్‌కు బయలుదేరారు. మరుసటి రోజు మంగళవారం, 'మినీ స్విట్జర్లాండ్'గా పేరుగాంచిన పహల్గామ్ సమీపంలోని బైసరన్ అనే సుందర ప్రదేశంలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు.ఇద్దరూ కలిసి భేల్ పూరి తింటున్న సమయంలో ఓ ఉగ్రవాది అక్కడికి వచ్చి లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ తలపై అతి సమీపం నుంచి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో నర్వాల్ అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. భర్త రక్తం ఆమె ముఖంపై చిమ్మింది. "మేము భేల్ పూరి తింటున్నాం. అంతలో ఒక వ్యక్తి వచ్చి నా భర్తను కాల్చేశాడు" అని హిమాన్షి తీవ్ర దిగ్భ్రాంతితో చెప్పిన మాటలు అక్కడి వీడియోలో నమోదయ్యాయి.నేడు లెఫ్టినెంట్ నర్వాల్ భౌతిక కాయాన్ని ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తరలించారు. శవపేటిక పక్కనే నిలబడి హిమాన్షి విలపించిన తీరు అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది. "ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. ఆయన గర్వపడేలా మేం నడుచుకుంటాం" అంటూ శవపేటికను హత్తుకుని రోదించారు.

కుల్గాంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

న్యూఢిల్లీ : జమ్మూ కశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో బుధవారం సాయంత్రం భద్రతా బలగాలు మరియు ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు ప్రారంభమయ్యాయి. జిల్లాలోని తంగ్‌మార్గ్ ప్రాంతంలో ఈ సంఘటన చోటుచేసుకుందని అధికారులు శ్రీనగర్‌లో వెల్లడించారు. ప్రస్తుతం ఇరువర్గాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.అందుతున్న సమాచారం మేరకు, తంగ్‌మార్గ్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే వార్తలతో భద్రతా బలగాలు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి తనిఖీలు నిర్వహిస్తుండగా, ఉగ్రవాదులు వారిపై కాల్పులకు తెగబడ్డారని అధికారులు తెలిపారు. దీంతో భద్రతా బలగాలు వెంటనే ప్రతిస్పందించి ఎదురుకాల్పులు జరపడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది.ప్రస్తుతం జరుగుతున్న ఈ కాల్పుల్లో ఇప్పటివరకు ఎవరికీ ఎలాంటి గాయాలు లేదా ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదని అధికారులు స్పష్టం చేశారు. ఎన్‌కౌంటర్ కొనసాగుతోందని, మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని వారు పేర్కొన్నారు.కాగా, బుధవారం ఉదయమే జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో నియంత్రణ రేఖ వెంబడి జరిగిన చొరబాటు యత్నాన్ని భద్రతా బలగాలు విజయవంతంగా భగ్నం చేశాయి. ఈ ఘటనలో ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చారు. ఇది జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే కుల్గాంలో తాజా ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం.

ఖరీఫ్‌కు ఉత్తరాంధ్రకు నీరు అందించడమే లక్ష్యం

పోలవరం పనులపై మంత్రి నిమ్మల

అమరావతి: పోలవరం ప్రాజెక్టు పనులు, ముఖ్యంగా ఎడమ ప్రధాన కాలువ నిర్మాణం శరవేగంగా జరుగుతోందని, ఈ ఖరీఫ్ నాటికి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. కాకినాడ జిల్లాలో జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మంత్రి నిమ్మల రామానాయుడు, ఇంజనీర్-ఇన్-చీఫ్ వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తితో కలిసి తొండంగి మండలం బెండపూడి, శంఖవరం మండలం అన్నవరం వద్ద నిర్మిస్తున్న పంపా అక్విడెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎడమ కాలువ పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నామని తెలిపారు. "ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చంద్రబాబు పోలవరం ఎడమ కాలువను సందర్శించి, జూన్ 25 కల్లా మొదటి దశ పనులు పూర్తి చేసి ఉత్తరాంధ్రకు నీరిస్తామని హామీ ఇచ్చారు. ఆ మాట నిలబెట్టుకునేందుకు తక్షణమే రూ.1200 కోట్లు మంజూరు చేసి, టెండర్లు ఖరారు చేసి పనులు ప్రారంభించాం" అని మంత్రి వివరించారు.ఎడమ కాలువ పనులను మొత్తం 8 ప్యాకేజీలుగా విభజించి ఏకకాలంలో పనులు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొన్నిచోట్ల పనులు క్లిష్టంగా ఉన్నాయని, ముఖ్యంగా పంపా అక్విడెక్ట్ వద్ద ఇటీవల వరకు నీరు నిలిచి ఉండటం, ఇప్పుడు నీటిని తోడి లోతుగా ఫౌండేషన్ పనులు (సుమారు 100 అడుగుల లోతు) చేయాల్సి రావడం సవాలుగా ఉందని అన్నారు. పోలవరం ప్రధాన డ్యామ్ పనుల పురోగతి గురించి మాట్లాడుతూ, డయాఫ్రం వాల్ నిర్మాణం వేగంగా జరుగుతోందని, ఏప్రిల్ 20 నాటికి 200 మీటర్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. ఇప్పటికే రెండు కట్టర్లు పనిచేస్తుండగా, ఈ నెలాఖరుకు మూడో కట్టర్ రానుందని చెప్పారు. డిసెంబర్ 2025 నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. మొత్తం ప్రాజెక్టును 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే సాంకేతిక అంశాలు అనుకూలిస్తే 2027 జూన్ నాటికి, అంటే గోదావరి పుష్కరాల సమయానికి పూర్తి చేసే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మంత్రి నిమ్మల తెలిపారు.

పహల్గామ్ ఉగ్రదాడి తీవ్రంగా కలిచివేస్తోంది: డిప్యూటీ సీఎం పవన్

అమరావతి: పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలిచివేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ దాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ జనసేన పార్టీ ఏపీ, తెలంగాణలో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుందని తెలిపారు. "పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తీవ్రంగా కలిచివేస్తోంది. ఈ దాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. వారి గౌరవార్థం జనసేన పార్టీ ఏపీ, తెలంగాణలో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుంది. మా పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం.ఈ క్లిష్ట సమయంలో ఐక్యంగా ఉందాం. మన భారత ఐక్యతను ఏ ఉగ్రవాదం విఛ్ఛిన్నం చేయలేదు. ఇలాంటి దారుణాలు మరోసారి జరగకుండా చూడాలి. సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం... కలిసికట్టుగా ఉందాం. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది" అని పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు. ఈ ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను అవనతం చేశారు.

నిరుపేదలకు జీవనోపాధి, భవిష్యత్తు అభివృద్ధిపై ప్రణాళికతో అవగాహన కల్పించడం చాలా ముఖ్యం: జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 23: బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకి తెచ్చేలా మార్గదర్శిలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పి4 అమలు తీరుపై జిల్లా, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. నిరుపేదలకు జీవనోపాధి కల్పించడం, వారి భవిష్యత్తు అభివృద్ధిపై ప్రణాళికతో అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 62,291 బంగారు కుటుంబాలు ఉన్నాయన్నారు. ఆ కుటుంబాలన్ని పేదరికం నుంచి బయటకు రావడానికి చేయూతనందించాలన్నారు. పి4 విధి విధానాలు అమలు కొరకు జిల్లా, మండల, గ్రామస్థాయిలో కమిటీలు నియమిస్తామన్నారు. ఆర్థిక, సామాజిక రంగాలలో పేద కుటుంబాలు ఎదగడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య లక్ష్యమన్నారు. ఒక్కొక్క మండలంలో సుమారు 500 బంగారు కుటుంబాలు ఉండగా, ఆ కుటుంబాల్లోని యువతకు నైపుణ్యాల అభివృద్ధిపై అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాలను ఇప్పటికే ఎంపిక చేసుకున్న మార్గదర్శిలకు ఎలా ఆ కుటుంబాలకు సహకరించాలో అవగాహన కల్పించాలన్నారు. ఎలా ఎంపిక చేసుకోవాలి, ఎలా సహకరించాలి అనే అంశాలపై మార్గదర్శి కుటుంబాల వారికి అవగాహన కల్పించాలన్నారు. వీటిపై గ్రామస్థాయి అధికారులు ప్రభుత్వ ఉద్యోగులకు ఓరియంటేషన్ నిర్వహించాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల నగదు పక్కదారి పడితే బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకట మురళి హెచ్చరించారు. పింఛన్ నగదు పంపిణీ ప్రక్రియ ముగిసిన తక్షణమే మిగిలిన నగదును ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందన్నారు. సంతమాగులూరు మండలంలో రూ.6.41 లక్షలు పింఛన్ నగదు ఎందుకు చెల్లించలేదని నిలదీశారు. అలాగే బాపట్ల, బల్లికురవ, మార్టూరు, వేటపాలెం, నిజాంపట్నం మండలాలలోను నగదు పక్కదారి పడితే బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని సంబంధిత అధికారులను ఆదేశించారు. తక్షణమే బాధ్యులను సస్పెండ్ చేయాలని, వారిపై కేసు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదుతో చార్జ్ షీట్ పంపాలని తెలిపారు. తక్షణమే సంబంధిత మండలాల నుంచి నివేదిక పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, సిపిఓ కె శ్రీనివాసరావు, డి ఆర్ డి ఎఫ్ సి డి శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎండిఓ లు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎడిటోరియల్

అమరావతి 2.0

మే నెల రెండవ తేదీన భారత ప్రధానమంత్రి ద్వారా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునరుజ్జీవనంతో%-% అమరావతి 2.0 దశ మొదలవుతోంది. సరిగ్గా పదేళ్లముందు, అమరావతి 1.0ని ప్రారంభించిన ప్రధాని మోదీ, తానే తిరిగి పదేళ్ల తర్వాత కేంద్ర ప్రభుత్వ భూరి సహాయంతో మళ్ళీ అమరావతి 2.0ని మొదలుపెడతానని ఊహించి ఉండరేమో. 2019 మే నెల తర్వాత అయిదేళ్ళు అమరావతి చరిత్రలో ఒక చీకటి అధ్యాయం. అప్పుడు వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రజా రాజధానిని అంధకారంలోకి తోసెయ్యడానికి శతప్రయత్నాలు చేసింది. అమరావతి మొదటి దశలో చేపట్టిన పనులన్నిటినీ నిర్దాక్షిణ్యంగా ఆపేసింది. మొదలై, సగంలో ఉన్న, దాదాపు పూర్తయిన భవనాలను కర్కశంగా పాడుబెట్టేసారు. భూములిచ్చిన పుణ్యానికి అమరావతి రైతులను, మహిళలను జుట్టుపట్టి వీధుల్లోకి ఈడ్చారు. పోలీసులు స్త్రీలని కూడా చూడకుండా బూటు కాళ్లతో పొట్టలో తన్నారు. వందల కేసులు పెట్టారు. ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ అత్యాచార చట్టాన్ని ప్రయోగించి జైలుపాలు చేసారు. కానీ రైతులు ధైర్యం వీడలేదు. మనో నిబ్బరాన్ని కోల్పోలేదు. రాష్ట్రమంతా వారికి బాసటగా నిలబడింది. ఐదేళ్ల పాటు అప్పటి వైసీపీ ప్రభుత్వాన్ని ఎదిరించి అమరావతి ఉద్యమం కొనసాగింది. 2024 ఎన్నికల్లో వైసీపీ చేసిన అన్యాయాలకు ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతూ చిత్తుగా ఓడించారు. నిజం గెలిచింది. నేడు అమరావతి బావుటా మళ్ళీ రెపరెపలాడుతున్నది.ఇన్ని కష్టాల తర్వాత అమరావతి పునరుజ్జీవనం ఎలా సాధ్యమైంది? నిశ్చయంగా కేంద్రం భూరి సహాయం చేసింది, సందేహమే లేదు. కేంద్రం ఇస్తున్న రూ.15వేల కోట్లు, ప్రపంచ బ్యాంక్, ఆసియా డెవెలప్మెంట్ బ్యాంక్ అప్పుగా ఇస్తున్న 800 మిలియన్ల అమెరికా డాలర్లు, హడ్కో సంస్థ ఇచ్చిన రూ.11 వేల కోట్లు, కేఎఫ్‌డబ్ల్యుతో చర్చల్లో ఉన్న రూ.5వేల కోట్లు... ఇవీ ప్రస్తుతానికి రాబోతున్న నిధులు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వంత బడ్జెట్ నుంచి ఒక్క రూపాయి కూడా అమరావతికి కేటాయించలేదు. మొత్తం సీఆర్డీయే అప్పుగా తీసుకొని, రాబోయే వివిధ సంస్థలు, భూమి మానిటైజేషన్ తదితర ఆదాయాలతో మాత్రమే ఆ అప్పు చెల్లించాలన్నది ప్రభుత్వం ఉద్దేశ్యం. అమరావతిలో మొదటి ఫేజ్‌లో 7,420 చదరపు కిలోమీటర్లు. ఇందులో కోర్ క్యాపిటల్ ఏరియా 217 చ.కి.మీ మాత్రమేగాక, కృష్ణ జిల్లాలోని విజయవాడ పట్టణం, చుటుపక్కల ప్రదేశాలు, గుంటూరు జిల్లాలోని మంగళగిరి, తాడేపల్లి లాంటి మరికొన్ని పట్టణాలు కూడా ఉంటాయి. దేశంలోని మిగతా రాజధానులు వేగంగా ఎదుగుతున్నట్టే అమరావతి పెరిగి గుంటూరును తాకే రోజు దగ్గరలోనే ఉంది. 217చ.కి.మీ కోర్ క్యాపిటల్ ప్రదేశంలో కలిసి ఉండే 16.9చ.కి.మీ ప్రధాన రాజధాని ప్రదేశంలోనే సచివాలయం, శాసనసభ, శాసనమండలి భవనాలు, హైకోర్టు భవనాలు మంత్రుల, జడ్జీలు, సివిల్ సర్వీస్ అధికారుల నివాసాలు తదితరాలు ఉంటాయి. కృష్ణా తీరాన ప్రఖ్యాత ఫోస్టర్ అండ్ పార్టనర్స్ సంస్థ డిజైన్ చేసిన అమరావతి 25%-%30 ఏళ్లలో దశల వారీగా, 2050 నాటికి ఒక ఆర్థిక కేంద్రంగా మారి, ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన ఉద్యోగులతో, పరిశ్రమలతో, వ్యాపారస్థులతో, వృత్తి నిపుణులతో, 15 లక్షల ఉద్యోగాలతో, 35 లక్షల జనాభాతో 35 బిలియన్ల డాలర్ల స్థూల ఉత్పత్తితో ఉంటుందని అంచనా. ఉదాహరణకు విజ్ఞాన సిటీ అనబడే ప్రాంతంలో ఇప్పటికే దాదాపు 22,000 విద్యార్థులతో ఎస్ఆర్ఎం, వీఐటీ, అమృత విశ్వవిద్యాలయాలు, ఎన్ఐడీ విజయవంతంగా నడుస్తున్నాయి.బిట్స్, ఎక్స్ఎల్ఆర్ఐ, నిర్మాణాలు ప్రారంభించగాబీ పర్ష్య, టోకియో, జార్జియా యూనివర్సిటీ లాంటివి చర్చల్లో ఉన్నాయి. ఎయిమ్స్ ఆసుపత్రి ఇప్పటికే మంగళగిరిలో పూర్తి స్థాయిలో నిర్వహణలో ఉంది. ప్రపంచ ప్రఖ్యాత పట్టణాలైన అమ్‌స్టర్‌డాం, టోక్యో, సింగపూర్‌లను ప్రేరణగా తీసుకొని రాజధానిని తొమ్మిది భాగాలుగా విభజించి విజ్ఞానం, ఆరోగ్యం, ఎలక్ట్రానిక్స్, టూరిజం, న్యాయ, క్రీడా, ఆర్థిక, ప్రభుత్వ మండలాలుగా నిర్వచించారు. ప్రపంచంలోని ప్రఖ్యాత పరిశ్రమలు, వ్యాపారాలు ఇక్కడ పెట్టుబడి పెట్టే విధంగా ప్రయత్నాలు సాగుతున్నాయి.మొదటి అమరావతి మాస్టర్ ప్లాన్ చేసిన సింగపూర్ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం రాగానే వెళ్ళిపోయింది. ఇప్పుడు సింగపూర్ ప్రభుత్వంతో మళ్ళీ వ్యాపార సమాలోచనలు మొదలుపెట్టారు. అమరావతి కోర్ రాజధాని మొదటి దశ అభివృద్ధికి బడ్జెట్ సుమారు రూ.65 వేల కోట్లను, 73 పనులుగా విభజించి టెండర్లు పిలిచేసారు. చాలా వాటికి బిడ్డర్లను ఖరారు చేసారు. వివిధ ఆర్థిక సంస్థల నుండి మొదటి దశ నిధులు దాదాపు వచ్చేసాయి. ఈ పనులకే ప్రధాన మంత్రి మే 2న ప్రారంభం చేయనున్నారు. నేడు అమరావతి రోడ్లు భారీ యంత్రాలు, ట్రక్కులు, పైల్ డ్రైవర్లు, ఎక్స్‌కవేటర్లు, బుల్డోజర్లు, క్రేన్‌లు, కాంక్రీట్ మిక్సర్లతో క్షేత్ర స్థాయి సన్నాహాలతో నిర్మాణ జాతరలా సందడిగా ఉన్నది. కూటమి ప్రభుత్వం అమరావతి విస్తీర్ణానికి సంబంధించి కొన్ని అదనపు మార్పులు కూడా చేస్తున్నది. అమరావతిలో భవిష్యత్తులో ఒక అంతర్జాతీయ విమానాశ్రయం కావాలి అనే ఉద్దేశ్యంతో దానికి కూడా స్థల సేకరణ జరపాలని తలపెట్టారు. వాటితో పాటు వ్యాపారాల కోసం స్మార్ట్ సిటీబీ హైదరాబాద్‌కు, విశాఖపట్నానికి, మచిలీపట్నం పోర్టుకి రహదారులకు సులభ ప్రవేశం కోసం ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డు లాంటివి కూడా తలపెట్టారు. కానీ వీటికి మళ్ళీ ఒక 35%-%40 వేల ఎకరాలు అవసరం అవుతాయి.ఈ స్థలసేకరణ, రైతుల వద్ద నుంచి భూమిని పూలింగ్ పద్ధతిలో చేయాలా, లేక భూసేకరణ పద్ధతిలో చేయాలా అనే విషయంలో చర్చలు జరుగుతున్నాయి. ఇంకా తుది నిర్ణయానికి రాలేదు. ఈ అమరావతి పునరుజ్జీవన తరుణంలో వైసీపీతో పాటుగా కొందరు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అనుమానాలూ వద్దు అని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. రైతుల భూముల ధర నిలవాలన్నా పెరగాలన్నా స్మార్ట్ ఇండస్ట్రీస్ రావాలి. విదేశాల నుంచి వచ్చి ఇండస్ట్రీస్ పెట్టాలంటే ఫ్లైట్ కనెక్టివిటీ ఉండాలి. అవి వస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయి, జనాభా పెరుగుతుంది. భూములిచ్చిన రైతు సోదరులకు మూడేళ్లలో రాజధాని మొదటి దశ నిర్మాణం పూర్తి చేస్తాం అని ప్రభుత్వం సాధికారికంగా హామీ ఇస్తోంది. కానీ అమరావతిని 2019 నుంచి నాశనం చేసిన వారు మాత్రం ఇంకా ఆశలు చావక, ఇటీవల మళ్ళీ ప్రపంచ బ్యాంక్‌కు లెటర్లు, మెయిళ్లు పంపండం లాంటివి మొదలు పెట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈ దుశ్చర్యలను గమనించి ఊరుకోకూడదు. అమరావతి మీద విషాన్ని పోసే కార్యక్రమాలని అడ్డుకోవాలి. ప్రజలు జాగరూకులై ఉండి అమరావతిని ఈ ముష్కరుల దుశ్చర్యల నుండి కాపాడుకోవాలి.

గంజాయి మాదకద్రవ్యాలను సరఫరాచేసే వారిపై పి.డి యాక్ట్ లు నమోదు చెయ్యండి: జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి

రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 23: జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా స్థాయిగంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి మాదకద్రవ్యాలను సరఫరాచేసే వారిపై పి.డి యాక్ట్ కేసులు పెట్టాలని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కాలేజీలు, ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలలో గంజాయి తీసుకునే వారి వివరాలను సేకరించాలని ఆయన అధికారులకు చెప్పారు. ప్రజల నుండి సమాచారం సేకరించి గంజాయి సరఫరా చేసే వారిని పట్టుకోవాలని ఆయన అధికారులు చెప్పారు. జిల్లాలో గంజాయి మాదక ద్రవ్యాలను సరఫరా చేసే

వారిపై దాడులు నిర్వహించి వారికి అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. జిల్లాలో గంజాయి మాదక ద్రవ్యాల నియంత్రణకు గ్రామస్థాయిలో మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. గ్రామస్థాయిలో గంజాయి విని యోగించే వారి యొక్క వివరాలను గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా స్వీకరించాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గంజాయి మాదకద్రవ్యాల నియంత్రణ కు 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఫిర్యాదు లు చేయవచ్చునని ఆయన చెప్పారు. సమాచారం అందించి న ప్రజల యొక్క వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచు తుందని ఆయన తెలియ జేశారు. జిల్లాలో ఉన్న 4 లక్షల కుటుంబాల ప్రజలకు గంజాయి డ్రగ్స్ నియంత్రణపై అవగాహన తెలియజేసే వాల్ పోస్టర్లు, కరపత్రాలు ప్రచురించి పంపిణీ చేయాలని ఆయన అధికారు లు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామరెడ్డి, పోలీసుఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీరయ్య చౌదరిని అత్యంత కిరాతకంగా నరికి చంపడం హేయమైన చర్య... ఏలూరి సాంబశివరావు

-వీరయ్య చౌదరి మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి

-వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఏలూరి

రాయల్ జర్నలిజం(పర్చూరు) ఏప్రియల్ 23:తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత,మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి మృతి పట్ల తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వీరయ్య చౌదరి హత్యను ఎమ్మెల్యే ఏలూరి తీవ్రంగా ఖండించారు. వీరయ్య చౌదరి మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఒక నిబద్ధత కలిగిన మంచి నాయకున్ని కోల్పోయిందన్నారు. వీరయ్య చౌదరి మృతి తెలుగుదేశం పార్టీకి, ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి విశేష కృషి చేశారని కొనియాడారు. పార్టీ అభివృద్ధికి, తీసుకురావడానికి వీరయ్య చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని విజయవ ంతానికి కృషి చేశారని పేర్కొన్నారు. వీరయ్య చౌదరిని అత్యంత కిరాతకంగా నరికి చంపడం హేయమైన చర్య అన్నారు. వీరయ్య చౌదరి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.

పార్థివ దేహానికి ఎమ్మెల్యే ఏలూరి నివాళి...

వీరయ్య చౌదరి పార్థివ దేహానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నివాళులర్పించారు. వీరయ్య పార్థివ దేహం పై తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి పసుపు జెండాను కప్పారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ముప్పవరపు వీరయ్య చౌదరి దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నా - వేగేశన నరేంద్ర వర్మ

రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 23: సంతనూతలపాడు నియోజకవర్గం టీడీపీ నేత,పార్టీ అధికార ప్రతినిధి,నాకు అత్యంత అప్తుడు,పార్టీకి ఎంతో విధేయుడైన వీరయ్య చౌదరి హత్య వార్త నన్ను తీవ్రంగా కలిచి వేసింది. ఒంగోలులోని తన కార్యాలయంలో వీరయ్య చౌదరిని దుండగులు అత్యంత కిరాతకంగా నరికి చంపడం హేయమైన చర్య.. ఈ దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. వీరయ్య చౌదరి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని బాధాతప్త హృదయంతో ప్రార్థిస్తున్నాను. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నాను. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అడ్డగా ఉంటుంది.

ఉగ్రవాదుల మారణ కాండను నిరసిస్తూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 23: ప్రశాంతంగా ఉన్న భారత దేశాన్ని అతలాకుతలం చెయ్యాలనే దురుద్దేశంతో ఉగ్రవాదులు ఇంతటి నీచమైన చేర్యాలకు పాలపడుతున్నారని స్థానిక శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పెహల్గాం లో మంగళవారం జరిగిన ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు

కోల్పోయిన వారికి సంతాపం తెలియజేస్తూ బుధవారం కూటమి ప్రభుత్వం ఆద్వర్యం లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న భారతదేశాన్ని అల్లకల్లోలం చేసి తద్వారా భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయాలి అనే దురుద్దేశంతోనే ఉగ్రవాదులు ఇలాంటి చర్యలకు పాల్పడుతునారు అని ఆయన పేర్కొన్నారు. తప్పకుండా చర్యాలకు ప్రతి చర్యలు ఉంటాయని బాధిత కుటుంబాలకి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూన్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు, నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

"జల జీవన్ మిషన్" కింద రూ.25 లక్షలతో చిన్న కొత్త గొల్లపాలెంలో కొళాయి కనెక్షన్లు

రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 23: చిన్న కొత్త గొల్లపాలెం గ్రామంలో జల జీవన్ మిషన్ కింద రూ.25 లక్షలతో కొళాయి కనెక్షన్లు ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీల అమలుపై జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించడానికి జల జీవన్ మిషన్ కింద పనులు మంజూరు చేశామని కలెక్టర్ చెప్పారు. తద్వారా సురక్షితమైన తాగునీరు ఆ గ్రామ ప్రజలకు అందుతుందన్నారు. 9 కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్ల మంజూరు ప్రక్రియ వారంలో ముగుస్తుందన్నారు.

గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద రూ. ఒక కోటి నిధులు మంజూరు చేశామన్నారు. డి ఎం ఎఫ్ కింద రహదారుల నిర్మాణానికి మరో రూ.3.15 కోట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఎనిమిది మందికి బిసి కార్పొరేషన్ రుణాలు మంజూరు చేశామన్నారు. 249 ఇంకుడు గుంతల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఐదు మండలాలలో అంబేద్కర్ భవనాలకు స్థలం కేటాయింపులు జరిగాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పహల్ గామ్ ఉగ్రదాడిని ఖండించిన సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

తణుకులో ఉగ్రవాదుల దాడిలో మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించిన సీపీఐ

తణుకు, (రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 23 : జమ్మూకాశ్మీర్ పహల్ గామ్ వద్ద ఇద్దరు విదేశీయులతో సహా 26 మంది పర్యాటకులను లష్కర్ తోయిబా ఉగ్రవాదుల నిర్ధాక్షణ్యంగా కాల్చి చంపడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. బుధవారం పహల్ గామ్ ఉగ్రదాడిని నిరసిస్తూ సీపీఐ తణుకు పట్టణ సమితి ఆధ్వర్యంలో తణుకు రాష్ట్రపతి రోడ్ సీపీఐ ఆఫీస్ రోడ్ లో నల్లబ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తులతో ఉగ్రదాడిలో చనిపోయిన మృతులకు నివాళులర్పించారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ మతోన్మాదంతో ఉగ్రవాదులు చేస్తున్న దుశ్చర్యలను అందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు.పట్టపగలు అత్యంత దారుణంగా ఎలాంటి జంకు, బెరుకు లేకుండా అమాయక పర్యాటకులపై కాల్పులకు తెగబడడం ప్రభుత్వం నిఘా సంస్థల వైఫల్యమేనన్నారు.కేంద్రంలో బిజెపి కాశ్మీర్ లో ఉగ్రవాదాన్ని అంతమొందించాం, శాంతిభద్రతలు అదుపులోకి తెచ్చామంటూ గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి డొల్లతనం ఉగ్రదాడితో బయటపడిందన్నారు.ఉగ్రవాదం ఏరూపంలో వున్న అంతం చేయాల్సిందేనన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నిఘా సంస్థలు ఉగ్ర కదలికలపై దృష్టి సారించి ఇటువంటి ఘటనలకు తావులేకుండా భద్రతాపరమైన కఠినచర్యలు తీసుకోవాలన్నారు. దాడులకు పాల్పడిన ముష్కరులను గుర్తించి మట్టుపెట్టాలని భీమారావు డిమాండ్ చేసారు. నిరసన కార్యక్రమానికి ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి,రాష్ట్ర సమితి సభ్యురాలు వై. నాగలక్ష్మి,సీపీఐ నాయకులు గార ప్రసాద్,అక్కిన నాగేశ్వరావు, దేవాని వెంకటరత్నం, కోరాడ నాగేంద్ర బాబు, బొద్దాని కృష్ణ కిషోర్,సారిపల్లి శ్రీరామ్, పాలాడి వెంకట్రావు,మజ్జి శ్రీనివాసరావు,వేండ్ర విఘ్నేశ్వరరావు తదితరులు నాయకత్వం వహించారు.

సిపిఎం ఆధ్వర్యంలో భోజన శిబిరం

పాలకోడేరు, (రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 23 : పాలకోడేరు ఏఎస్ఆర్ నగర్లో ఇల్లు కూల్చివేతతో రోడ్డును పడ్డ నిర్వాసితులకు సిపిఎం ఆధ్వర్యంలో భోజన శిబిరం ప్రారంభించారు. సిపిఎం రాష్ట్ర సీనియర్ నేత మంతెన సీతారాం గారు ప్రారంభిస్తూ నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకునేంతవరకు ఈ శిబిరానికి కొనసాగిస్తామని సీతారాం అన్నారు. ఇల్లు కూల్చివేతతో రోడ్డున పడిన ప్రజలను ప్రభుత్వ అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు గాని కనీసం పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. గూడు లేక, తిండి లేక, వృద్ధులు, పసిపిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్న వారి వైపు చూడకపోవడం కనీసం పునరావాసం కల్పించకపోవడం దుర్మార్గమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అహంకారానికి బలహీన పేదలను పట్టించుకొనే నాధుడే లేరన్నారు. పునరా వాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు వారు మరిచారని గుర్తు చేశారు. కూల్ చేసిన బాధితులకు తిరిగి ఇల్లు నిర్మించేంతవరకు పోరాడుతామని తెలిపారు. పేద ప్రజలను ఎన్ని రోజులు నడిరోడ్డు పైన ఉంచిన అన్ని రోజులు సిపిఎం ఆదుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జక్కం శెట్టి సత్యనారాయణ, గొర్ల రామకృష్ణ, కే.క్రాంతి బాబు, మండల కార్యదర్శి శేషపు అశ్రియ్య, మండల నాయకులు దున్నా మరియమ్మ, పాల వెంకటస్వామి మరియు బాధ్యతలు పాల్గొన్నారు.

భీమవరం పాత బస్టాండ్ నూతన కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలు

శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు

భీమవరం (రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 23 : భీమవరం పాత బస్టాండ్ నూతన కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగిందని, త్వరలో ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురా నున్నట్లు శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు తెలిపారు.బుధవారం భీమవరం పాత బస్టాండ్ ప్రాంగణంలో శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు భీమవరం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాత బస్టాండ్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పులపర్తి రామాంజనే యులు మాట్లాడుతూ భీమవరం అభివృద్ధికి శరవేగంగా చర్యలు చేపట్టడం జరిగిందని దీనిలో భాగంగా 1962లో ఏర్పాటుచేసిన పాత బస్టాండ్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. కొత్త బస్టాండ్ నుండి ప్రారంభమయ్యే దూర ప్రాంతాల బస్సులు అన్నీ కూడా పాత బస్టాండ్ కు వచ్చి వెళ్లేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పాత బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దాతలు సిహెచ్ రామ్ బద్రిరాజు రూ.30 లక్షలు ఖర్చు చేసే నూతన బస్టాండ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ముందుకు రావడం జరిగిందని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నానన్నారు. ప్రజలు, దాతలు, అధికారులు సహాయ సహకారాలతో భీమవరం పట్నం నందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు భీమవరం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 60 సంవత్సరాల పైబడిన పాత బస్టాండ్ ను మళ్ళీ పునర్ నిర్మించుకోవడానికి ముందుకు వచ్చిన దాతలు సిహెచ్. రామ్ భద్రరాజు అభినందనీయులన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ను జూన్ 28 నాటికి పూర్తి చేయుటకు లక్ష్యంగా

పెట్టుకుని పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుమారుడు ఫణి కుమార్ వర్మ, భీమవరం మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, డిపో మేనేజర్ పి ఎన్ వి ఎం సత్యనారాయణమూర్తి, టిడిపి నాయకులు కె.నాగేశ్వరరావు, లైన్స్ ఇంటర్నేషనల్ సిహెచ్ కృష్ణంరాజు, ప్రముఖ సంఘ సేవకులు కంతేటి వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

భీమవరం (రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 23 : విజ్ఞానాన్ని పంచడంలో పుస్తకాలు ప్రధమ భూమికను పోషిస్తాయని, పుస్తకాలను అందజేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.స్థానిక కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మానవత సేవా సంస్థ కోశాధికారి గ్రంధి కుమార వెంకటేశ్వర వరప్రసాద్, మిర్చిపాటి గున్నేశ్వరరావులు కాంపిటేటివ్ ఎగ్జామ్ లకు ప్రిపేర్ అయ్యే వారికి చదువుకునేందుకు ఉపయోగపడే, డిఎస్ సి, ఆర్ ఆర్ బి, గ్రూప్స్ సంబంధించిన మొదలగు పుస్తకములను జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డికి అందజేశారు. ఈ పుస్తకములను జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో ఆవిష్కరించి భీమవరం వీరమ్మ పార్కు వద్ద ఉన్న భీమవరం శాఖ గ్రంథాలయం లైబ్రేరియన్ ఎస్.వెంకటేశ్వరరావుకు జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జ్ఞానాన్ని పంచే పుస్తకాలను అందజేయడం ద్వారా సమాజాన్ని తోడ్పటునందించాలన్నారు. ఈ రోజు అందించిన పుస్తకాలను గ్రూప్స్ మొదలగు పోటీ పరీక్షలు వ్రాసే అభ్యర్థులకు ఉచితముగా చదువుకునేందుకు భీమవరం శాఖ గ్రంథాలయంలో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం డీఎస్సీ నోటిఫికేషన్ అభ్యర్థులు ఉచితంగా పుస్తకాలు చదువుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పుస్తకాల దాతలు మానవతా సేవా సంస్థ కోశాధికారి గ్రంధి కుమార్ వెంకటేశ్వర వరప్రసాద్, మిర్చిపాటి గుణేశ్వరరావులను జాయింట్ కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎస్.వెంకటేశ్వరరావు, సంఘసేవకులు అల్లు శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోలీసెట్ ప్రవేశ పరీక్షల నిర్వహణకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

భీమవరం(రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 23 : పోలీసెట్ ప్రవేశ పరీక్షల నిర్వహణకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు బుధవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు డీఆర్వో మొగిలి వెంకటేశ్వర్లు పోలిశెట్టి-2025 ప్రవేశ పరీక్ష నిర్వహణపై కోఆర్డినేటర్లు, అసిస్టెంట్ కోఆర్డినేటర్లు, సంబంధిత శాఖల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏప్రిల్ 30వ తేదీన జరగనున్న పోలీసెట్ ప్రవేశ పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో మొత్తం 18 సెంటర్లు పరీక్షల నిర్వహణకు ఏర్పాటు చేయగా వీటిలో భీమవరంలో 4, తాడేపల్లిగూడెంలో 2, తణుకులో 8, నరసాపురంలో 4 పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. జిల్లాలో మొత్తం 7,254 మంది విద్యార్థులు పోలీసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 30వ తేదీ ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఆయా సెంటర్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10.00 గంటలకే పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి హాల్ టికెట్ తో పాటు, ఆధార్ కార్డు కూడా తీనుకురావాలన్నారు. విద్యార్థులు బ్లూ, బ్లాక్ కలర్ బాల్ పెన్నుతో పాటు హెచ్ బి పెన్సిల్ తెచ్చుకోవాలని సూచించారు. సెల్ ఫోన్లు, వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీసు బందోబస్తు, వైద్య శిబిరాలు, త్రాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ సమయంలో విద్యుత్ కు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. పరీక్షల సమయంలో ఆర్టీసీ బస్సులు ఆయా రూట్లలో తిరిగేలా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలు దగ్గరలో జిరాక్స్ షాపులు మూసివేయాలని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. ప్రశాంత వాతావరణంలో పోలీసెట్ ప్రవేశ పరీక్షలు జరిగేలా సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో కలిసి కట్టుగా పనిచేసే విజయవంతం చేయాలని డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు అధికారులును

ఆదేశించారుఈ సమావేశంలో జిల్లా ఖజానా అధికారి ఏ గణేష్, డిప్యూటీ తహాసిల్దార్ ఎం.సన్యాసిరావు, జిల్లా కోఆర్డినేటర్ డి.ఫణీంద్ర ప్రసాద్, జిల్లా అసిస్టెంట్ కోఆర్డినేటర్ జి వి వి సత్యనారాయణ, పోలీసెట్ కోఆర్డినేటర్లు, అసిస్టెంట్ కోఆర్డినేటర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా ఏర్పాటు చేసిన అంబులెన్స్ ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

ఏలూరు (రాయల్ జర్నలిజం) బుట్టాయిగూడెం మండలం కోటరామచంద్రాపురం లో బుదవారం కొత్తగా ఏర్పాటుచేసిన అంబులెన్స్ ను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లో ఉన్న వైద్య పరికరాలు, సౌకర్యాలను మంత్రి పరిశీలించారు. గిరిజన ప్రాంతాలలో అత్యవసర సమయాలలో గిరిజనులకు అంబులెన్స్ సేవలు వినియోగించాలన్నారు. ఏ రోజు ఏ గ్రామంలో పర్యటించేది ఆయా గ్రామాలలో ముందుగానే ప్రజలకు సమాచారం అందించాలని, అంబులెన్స్ లో అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ, స్థానిక నాయకులు కుటికలపూడి గోవిందరావు, జి. సువర్ణరాజు, ప్రభృతులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం ROYAL JOURNLISAM

కాసిన్ని నీళ్లు కావాలంటూ ఇంట్లోకి దూరారు.. ఆమె లోపలికి వెళ్లగానే..

అమరావతి: పెరిగిన బంగారం ధరలతో దోపిడీ దొంగలు రెచ్చిపోతున్నారు. విభిన్న మార్గాల్లో అందినకాడికి దోచుకెళున్నారు. పది గ్రాముల బంగారం ధర ఒక్కసారే లక్ష రూపాయలు కావడంతో బంగారానికి విపరీతమైన డిమాండ్ పెరిగింది. దోపిడి దొంగలు కూడా అదే బంగారాన్ని కాజేసేందుకు సరికొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. విజయనగరం జిల్లాలో ఓ ఇంట్లో జరిగిన దొంగతనం కలకలం రేపుతుంది. గజపతినగరం మండలం పురిటిపెంట, బాలాజీ నగర్ కాలనీలో పొట్టా గణేష్, లలిత దంపతులు నివాసం ఉంటున్నారు. గణేష్ సీజనల్‌గా అప్పడాల వ్యాపారం చేస్తుంటాడు. ఈ నేపథ్యంలోనే ఉదయం గణేష్ ఇంటి నుండి బయటకు వెళ్లిపోయాడు. అది గమనించి కొద్దిసేపటి తర్వాత కాషాయి వస్త్రాలతో ఇద్దరు వ్యక్తులు గణేష్ ఇంటి ముందుకు వచ్చి స్వామివారి దర్శనానికి వెళ్తున్నామని స్వామివారి హుండీలో వేసేందుకు ఎంతో కొంత డబ్బు చందాగా ఇవ్వాలని లలితను కోరారు.వెంటనే ఆమె ఇరవై రూపాయలు ఇచ్చింది. అనంతరం తమకు కొంచెం మంచినీళ్లు కావాలని లలితను అడిగారు. దీంతో మంచినీటి కోసం లలిత ఇంట్లోకి వెళ్లింది. అలా వెళ్లిన లలిత వెంట దుండగులు కూడా ఇంట్లోకి ప్రవేశించి ఆమె ముఖంపై స్ప్రే చల్లారు. దీంతో మైకంలోకి వెళ్లిపోయిన లలిత దుండగులు ఏది చెప్తే అది చేయడం మొదలు పెట్టింది. వెంటనే ఇద్దరు దుండగులు లలితను తన వద్ద ఉన్న బంగారం ఇవ్వమని అడిగారు. లలిత తన వద్ద ఉన్న బంగారం అంతా ఇచ్చేసింది. అంతేకాకుండా బీరువాలో ఉన్న బంగారంతో పాటు ఐదు లక్షల వరకు నగదు కూడా దుండగులకు ఇచ్చి అనంతరం స్పృహ కోల్పోయింది. అలా

దుండగులు అందినకాడికి దోచుకుని పరారయ్యారు .సాయంత్రం భర్త గణేష్ ఇంటికి వచ్చి చూసేసరికి భార్య స్పృహ కోల్పోయి నేలపై పడి కనిపించింది. వెంటనే భార్యకు సపర్యలు చేసి స్పృహలోకి వచ్చిన తరువాత జరిగిన విషయం తెలుసుకున్నాడు. సమాచారం ఇవ్వడంతో రంగప్రవేశం చేసిన పోలీసులు.. క్లూస్ టీం సహాయంతో ఆధారాలు సేకరించారు. అయితే బంగారం ధరలు భారీగా పెరగడంతో దొంగలు కూడా వివిధ మార్గాల్లో దోపిడీకి ప్రయత్నిస్తున్నారని, ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు పోలీసులు. ఇంట్లో నుండి బయటకు వెళ్లేటప్పుడు కూడా ఒంటిపై విలువైన బంగారం వేసుకొని వెళ్లటం శ్రేయస్కరం కాదని, అనుక్షణం జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

ఉషా చిలుకూరి తెలుగువారు కావడం గర్వకారణం.. ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు: చంద్రబాబు

అమరావతి: అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సతీమణి ఉషా చిలుకూరి భారత పర్యటనలో ఉండగా, ఆమె ఆంధ్రప్రదేశ్‌తో ఉన్న అనుబంధం వెలుగులోకి వచ్చింది. ఉషా పూర్వీకులు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు కావడంతో, ఆమె కుటుంబ నేపథ్యంపై ఆసక్తి నెలకొంది. ఆమె నానమ్మ విశాఖపట్నంలో నివసిస్తున్నారు. ఉషా తన కుటుంబం గురించి మాట్లాడుతూ, తమది సంప్రదాయ వెజిటేరియన్ కుటుంబమని, అమ్మ, నాయనమ్మలు చక్కగా వంట చేసేవారని తెలిపారు.అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, సతీమణి ఉషా చిలుకూరి భారత్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఉషా చిలుకూరి పూర్వీకులు తెలుగువారు కాగా, వారిది ఆంధ్రప్రదేశ్.. ఉషాకు వరుసకు నానమ్మ ప్రొఫెసర్ చిలుకూరి శాంతమ్మ ప్రస్తుతం విశాఖపట్నంలో నివాసం ఉంటున్నారు. అయితే ఉషా చిలుకూరి భారత్ పర్యటనకు రావడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. ఉషా చిలుకూరి ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఉసా చిలుకూరి తన కుటుంబం గురించి కీలక అంశాలను ప్రస్తావించారు. 'మా కుటుంబానిది ఆంధ్రప్రదేశ్.. మా అమ్మ, మా నాయనమ్మ బాగా వంట చేసేవాళ్లు.. మా నాన్న దోశలు బాగా వేసేవాళ్లు. సాంబార్, అన్నం వంటివి చాలా సింపుల్‌గా చేసేవాళ్లు.. కొన్ని సందర్భాల్లో మా అమ్మ కొన్ని వంటలు వండేందుకు కష్టంగా ఉండేది. సింపుల్‌గా చెప్పాలంటే మాది వెజిటేరియన్ హౌస్' అన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వీడియోను రీ ట్వీట్ చేస్తూ స్పందించారు. 'ఉషా చిలుకూరి వాన్స్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆడబిడ్డ కావడం గర్వకారణం. ఆమె సాధించిన విజయాలు ప్రతి తెలుగు గుండెను గర్వంతో నింపుతాయి. తెలుగువారి గొప్పతనాన్ని, ముఖ్యంగా మన ఆడపిల్లల ప్రతిభ ఏంటో ఆమె ఈ ప్రపంచానికి చూపిస్తున్నారు. ఆమె తన మూలాలను గౌరవిస్తూ, ఆ విలువలను తన పిల్లలకు అందిస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను, గర్విస్తున్నాను. ఆమె మన సంస్కృతిని కాపాడుతూ, భావితరాలకు అందిస్తున్నారు. ఇది మనందరికీ గర్వకారణం. ఉసా వాన్స్ గారు ఎన్నో విజయాలు సాధించి మన తెలుగు రాష్ట్రానికి మంచి పేరు తెచ్చారు' అంటూ ట్వీట్ చేశారు.అమెరికా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన జేడీ వాన్స్ భార్య ఉషా చిలుకూరి పూర్వీకులది ఆంధ్రప్రదేశ్ అని తెలియడంతో.. ఆమె గురించి వివరాలు తెలుసుకోవడానికి రెవెన్యూ అధికారులు విశాఖపట్నంలో ఉంటున్న ఉషా చిలుకూరికి వరుసకు నాయనమ్మ అయ్యే ప్రొఫెసర్ చిలుకూరి శాంతమ్మ ఇంటికి వెళ్లారు. ఉషా చిలుకూరితో ఆమెకున్న సంబంధం, వాన్స్ దంపతులు భారత పర్యటనపై ఆరా తీశారు. ఉషా చిలుకూరి వంశీకుల గ్రామమైన తూర్పు గోదావరి జిల్లాలోని మార్కొండపాడులో కూడా వివరాలు సేకరించారు.ఉషా చిలుకూరి ఎప్పుడూ వైజాగ్ రాలేదని శాంతమ్మ చెప్పారు. ఉషా చిన్నతనంలో ఉన్నప్పుడు చూశానని, ఆ తర్వాత చూడలేదని అన్నారు. ఉషా అమెరికాలోనే పుట్టి పెరిగారని, చెన్నైలో డాక్టర్ అయిన ఉషా మేనత్త శారదతో ఆమె కుటుంబానికి సంబంధాలు ఉన్నాయని శాంతమ్మ స్పష్టం చేశారు. ఉషా చిలుకూరి భారత పర్యటన గురించి అధికారులు చెబితేనే తనకు తెలిసిందని ప్రొఫెసర్ శాంతమ్మ అన్నారు.భారత్‌కు జేడీ వాన్స్ దంపతులు.. భారతీయ సంప్రదాయ దుస్తుల్లోవారి పిల్లలు తూర్పు గోదావరి జిల్లాలోని చాగల్లు మండలంలోని మార్కొండపాడులో ఉషా చిలుకూరి తాత ముత్తాతలు ఇక్కడే పెరిగారు. ఉషా తాత రామశాస్త్రి, ఆయన తండ్రి వీరావధానులు మార్కొండపాడులోనే పుట్టి పెరిగారు. ఉషా తాత రామశాస్త్రి రాజమండ్రిలో చదువుకుని ఆ తర్వాత చెన్నై వెళ్లి స్థిరపడ్డారు. అక్కడే ఉషా చిలుకూరి తండ్రి రాధాకృష్ణ జన్మించారు. ఆ తర్వాత ఆయన చెన్నై నుంచి అమెరికాకు వెళ్లారని స్థానికులు చెబుతున్నారు. అప్పటి నుంచి ఆ కుటుంబానికి మార్కొండపాడుకు రాకపోకలు లేవని చిలుకూరి వంశస్థులు తెలిపారు.

పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన అగ్రదేశాధి నేతలు.. ట్రంప్, పుతిన్ సహా పలువురి స్పందన ఇదే

పహల్గాం: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడి యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. పుల్వామా దాడి తర్వాత జమ్ముకశ్మీర్ లోయలో జరిగిన మరో అతి పెద్ద దాడి ఇదే. జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో మంగళవారం (ఏప్రిల్ 22) మధ్యాహ్నం 3 గంటల సమయంలో జరిగిన ఉగ్రవాద దాడిలో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది పర్యాటకులు మరణించారు. అనేక మంది గాయపడ్డారు. 2019లో పుల్వామా దాడి తర్వాత జమ్మూ లోయలో జరిగిన అత్యంత దారుణమైన దాడి ఇది. నిషేధిత లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ దాడికి బాధ్యత వహించింది. బైసరన్ లోయలో ఉగ్రమూక పర్యాటకులపై అనేక రౌండ్లు కాల్పులు జరిపారు. అనంతరం అడవుల్లోకి పరుగులు తీసి అదృశ్యమయ్యారు. దీంతో మంత్రి అమిత్ షాతో పాటు ప్రధాని మోదీ కాశ్మీర్ చేరుకున్నారు. ఈ విషాద సమయంలో యావత్ ప్రపంచం భారత్‌కి సంఘీభావం, మద్దతు తెలిపాయి.ఈ సంఘటన తీవ్ర కలతపెట్టేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాశ్మీర్ నుంచి వస్తున్న వార్తలు తీవ్ర కలతపెట్టేవిగా ఉన్నాయన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశంతో అమెరికా బలంగా నిలుస్తుంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. గాయపడిన వారు కోలుకోవాలని ప్రార్థిస్తున్నామన్నారు. ప్రధానమంత్రి మోదీకి, భారత్‌కు పూర్తి మద్దతు, ప్రగాఢ సానుభూతి ఉన్నాయన్నారు. అలాగే అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీ మధ్య ఫోన్ సంభాషణ జరిగింది. ట్రంప్ ఈ దాడిని ఖండించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ఈ ఉగ్రవాద దాడిని ఖండించారు. భారత్‌కు అండగా నిలిచారు. ఈ ఘటనకు కారణమైన వారికి శిక్ష పడాల్సిందే అన్నారు. భారత్ పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ కూడా ఈ దాడిపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పహల్గామ్‌లో జరిగిన వినాశకరమైన ఉగ్రవాద దాడి బాధితులకు సంతాపాన్ని తెలియజేశారు.ఉగ్రదాడి జరిగిన సమయంలో సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక పర్యటనను రద్దు చేసుకుని బుధవారం ఉదయం న్యూఢిల్లీకి చేరుకున్నారు. కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిపై సౌదీ క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ సైతం విచారాన్ని వ్యక్తం చేశారు. సౌదీ అరేబియా భారత్‌కి అండగా ఉంటుందని, ఈ దుఃఖ సమయంలో అవసరమైన సహాయాన్ని అందిస్తుందని అన్నారు. ఇక ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోని కూడా సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఉగ్రవాద దాడి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు, గాయపడిన వారికి, ప్రభుత్వానికి ఇటలీ తన సానుభూతిని తెలియజేస్తోందని ఎక్స్ సోషల్ మీడియా హ్యాండిల్‌లో పోస్టు పెట్టారు. కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండించిన మొదటి దేశాలలో ఇజ్రాయెల్ ఒకటి. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌కు ఇజ్రాయెల్ మద్దతుగా నిలుస్తుందని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు.యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కూడా ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ ప్రకటన విడుదల చేసింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఉగ్రవాద దాడిని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తీవ్రంగా ఖండించింది. భారత ప్రభుత్వానికి, ఈ దారుణ దాడిలో బాధితుల కుటుంబాలకు యుఏఈ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేసింది. ఇరాన్ ప్రభుత్వం కూడా సంతాపాన్ని తెలిపింది. కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని శ్రీలంక ప్రభుత్వం సైతం ఖండించింది. మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేసింది. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని పేర్కొంది. ఉగ్రవాద వ్యతిరేకంగా పోరాటంలో శ్రీలంక ప్రభుత్వం.. భారతకు సంఘీభావం తెలిపింది.ఇక దేశ వ్యాప్తంగా పలువురు రాజకీయ ప్రముఖులు సైతం ఈ దాడిని ఖండించారు. ఉగ్రదాడి పిరికిపంద చర్య అని రాహుల్ గాంధీ అన్నారు. మృతుల కుటుంబాలకు సోనియా గాంధీ సానుభూతి తెలిపారు. ఇక ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, వైసీపీ అధినేత జగన్ కూడా దాడిని ఖండించారు. అటు తెలంగాణ సీఎం రేవంత్ ఉగ్రదాడిపై స్పందించారు. ఇలాంటి చర్యలతో భారతీయుల ఆత్మస్థైర్యం దెబ్బతీయలేరన్నారు. అటు కేసీఆర్, కేటీఆర్ కూడా మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు.

గిరి గ్రామంలో భయం భయం.. గ్రామం ఖాళీ చేసి వలస వెళ్లిన గిరిజనులు.. ఎందుకంటే

హైదరాబాద్: అదో గిరిజన మారుమూల కు గ్రామం. ఆదివాసుల సంప్రదాయాలు.. కట్టుబాట్లకు నిలయం. ఊరంతా పచ్చదనం.. ఏమైందో ఏమో తెలియదుకానీ ఆ గ్రామంలో నెల రోజుల వ్యవధిలో ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందారు. అంతే ఆ గ్రామంలోని ఆదివాసీల గుండెల్లో గుబులు మొదలైంది. గ్రామానికి ఏదో తెలియని కీడుపట్టుకుందని.. ఇక్కడే ఉంటే తాముకూడా చనిపోతామని ఊరుకు ఊరంతా ఆ గిరిజన గూడాన్ని వదిలింది. ఉన్న ఊరు పచ్చని పంట పొలాలను వదిలేసి పక్కగ్రామానికి వలస వెళ్లింది. ఈ ఘటన కొమురంభీం జిల్లా తిర్యానీ మండలం సమతుల గుండంలో చోటు చేసుకుంది.కొమురంభీం జిల్లా తిర్యాని మండలం సమతుల గుండం గ్రామం. ఈ గ్రామంలో 12 కుటుంబాలు జీవిస్తున్నాయి. గ్రామానికి చెందిన ఆత్రం రాజు కుటుంబం నెల రోజుల వ్యవదిలో నే నలుగురు చనిపోయారు. ఆత్రం రాజు, సోను బాయి బార్య భర్తలిద్దరు అనారోగ్యంతో చనిపోయారు. ఆ ఇద్దరు చనిపోయిన వారం వ్యవదిలోనే కుమారులు బీము, మారుతి సైతం అనారోగ్యంతో చనిపోయారు. దీంతో మిగిలిన 11 కుటుంబాల్లో ఆందోళన మొదలైంది. గ్రామంలో ఏదో కీడు జరగబోతోందని.. ఇక్కడే ఉంటే తమ కుటుంబాలు కూడా గాల్లో కలుస్తున్నాయి.. ఊరు ఊరంతా ఏకమై వలస వెళ్లే నిర్ణయాన్ని తీసుకుంది.ఆ 11 కుటుంబాల్లో 5 కుటుంబాలు లింగాపూర్ మండలం భీమన్ గొంది గ్రామంలోని ప్రాథమిక పాఠశాల గది లో బిక్కు బిక్కు మంటూ తలదాచుకుంటుండగా.. మరో 5 కుటుంబాలు సమీపంలోని ఖాళీ స్థలం లో తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఒక కుటుంబం మాత్రం సమతుల గుండం వద్దే ఉండాలని తమ చావైన,

బ్రతుకైనా ఇక్కడే అంటూ ధైర్యంతో మళ్లీ వెనక్కి వచ్చేసింది. జిల్లా కేంద్రానికి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న సమతుల గుండం ఆ గ్రామం అభివృద్ధికి ఇప్పటికీ నోచుకోలేదు. ఈ గ్రామానికి 8 కిలోమీటర్ల మేర రోడ్డు సౌకర్యం లేకపోవడంతో పాటు మార్గమధ్యంలో వాగు కూడా ఉండటంతో వర్షాకాలం నరకం చూడక తప్పడం లేదు. చుట్టూ అడవులు మధ్యలో ఎంతో అహ్లాదా కరమైన ప్రకృతి ఒడిలో ఆ గ్రామం ఉన్నా.. గ్రామ సమీపంలో వర్షాకాలంలో జలజల పారే జలపాతం ఉన్నా.. అభివృద్ధి మాత్రం అసలు కనిపించదు. సముతుల గుండం గ్రామం పరిస్థితి తెలుసుకున్న అక్కడి ఏఎస్పీ చిత్తరంజన్.. వెంటనే స్పందించి మీకు నేనున్నాను భయపడొద్దు.. అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. హామీ ఇవ్వడమే కాదు ఆ గ్రామాన్ని సందర్శించి వారి బాదలు అడిగి తెలుసుకున్నారు.

నేనున్నానని.. మీకేం కాదని.. మూడనమ్మకాలతో గ్రామాన్ని ఖాళీ చేసిన గిరిజనగూడాన్ని సందర్శించారు ఏఎస్పీ చిత్తరంజన్. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలైన సముతులగుండం , భీమన్ గొంది గ్రామాలను ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ ,ఆసిఫాబాద్ సిఐ రవీందర్ తో కలసి ద్విచక్ర వాహనంపై వెళ్లి గ్రామాన్ని సందర్శించారు. సమతులగుండం గ్రామంలో ఇటీవల ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందడంతో మూడు నమ్మకాల భయంతో ఏ గ్రామాన్ని వదిలి లింగపూర్ మండలంలోని భీమన్ గొంది గ్రామానికి వెళ్లి నివసిస్తున్న ఆదివాసి కుటుంబాలను ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ సందర్శించి వివరాలను అడిగితీసుకున్నారు.మూ ఢనమ్మకాల పై అవగాహన కల్పించారు,అనంతరం వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. భీమన్ గొంది గ్రామం నుండి మళ్లీ సమతుల గుండం గ్రామానికి తిరిగి రావాలని గ్రామస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చారు,మూడ నమ్మకాలను వీడాలన్నారు. మీకు అండగా ఆసిఫాబాద్ జిల్లా పోలీసు శాఖా మీకు ఎల్లా వేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పోలీసులు ప్రజా సేవలు చేయడంలో ముందుంటారని ఆదివాసి గిరిజనులకు తెలియజేశారు. ప్రస్తుతం ఆ గ్రామంలో ఒకటే కుటుంబం నివసిస్తుంది వారికి అవసరమైన నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.. గ్రామస్తులు తమకి రేషన్ కార్డు లేదని పింఛన్ రావడం లేదని ఏఎస్పీ దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఫ్యాన్సీ నెంబర్లతో కరెన్సీ నోట్లు.. క్రేజీ క్రేజీగా అమ్మొచ్చు, కొనొచ్చు కూడా..

హైదరాబాద్: మనలో చాలామందికి ఒక రకమైన ఆసక్తి ఉంటుంది. అదేంటంటే.. మనం వాడే ఫోన్ నెంబర్ లేదా వెహికిల్ నెంబర్ ఇలాంటి ముఖ్యమైనవి ప్రత్యేకంగా ఉండాలని కోరుకుంటాం. ఎవరి దగ్గరైనా చెప్పుకోవడానికి కానీ, లేదా మన కోసం మనం సంతృప్తి చెందడానికి ఇలాంటివి ఖచ్చితంగా పాటిస్తుంటాం. అలా ఇప్పుడు హైదరాబాద్-పాతబస్తీ వేదికగా ఫ్యాన్సీ నెంబర్ల కరెన్సీ నోట్ల ఎగ్జిబిషన్ సందడి నెలకొంది. మరి ఏంటిది.. ఎప్పుడు ప్రారంభమైందనే విషయాలు తెలుసుకుందాం.ఆర్టీఏ ఫ్యాన్సీ నెంబర్ల మాదిరిగానే కరెన్సీ నోట్ల ఫ్యాన్సీ నెంబర్లకూ ప్రజల్లో మంచి క్రేజ్ ఉంది. అది కేవలం క్రేజ్ మాత్రమే కాదు.. అలాంటి స్పెషల్ నెంబర్లకు, ప్రత్యేక ఫ్యాన్సీ నెంబర్లకు మార్కెట్లో మంచి రేటు కూడా ఉంది. బహిరంగ మార్కెట్లో వీటికి ఖరీదు కూడా ఎక్కువేనట. పాతబస్తీ-మొఘల్‌పురాలోని ఉర్దూ ఘర్‌లో సోమవారం అంతర్జాతీయ పురాతన నాణేలు, కరెన్సీ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. దీనికి పెద్దఎత్తున ప్రజలు కూడా తరలివచ్చి ఫ్యాన్సీ నెంబర్లు ఉన్న పాత కరెన్సీ నోట్లను ఆసక్తిగా తిలకించారు. అయితే.. ఈ ఎగ్జిబిషన్ కేవలం కళ్లతో చూసి ఆనందించడం వరకే కాదు.. ఆసక్తి ఉన్నవాళ్లు ఆ నోట్లను కొనుక్కోవచ్చు.. లేదా మన దగ్గర ఇలాంటి నోట్లు భారీ రేటుకు అమ్ముకోవచ్చు కూడా. ధరలు కొంచెం భారీగా ఉంటాయి కానీ, ప్రత్యేకత ఉంటుంది అలాంటి నోట్లకు. అందుకే ఎంత ఖర్చయినా పెట్టడానికి సిద్ధపడి ఆ కరెన్సీని కొనుగోలు చేస్తున్నారు కొందరు.అయితే.. ఇలాంటి ఫ్యాన్సీ నెంబర్ కలిగి ఉండే నోట్లు పది లక్షల్లో ఒకటో, రెండో ఉంటాయని.. ఇవి అత్యంత అరుదుగా లభించేవి కాబట్టే ఇంతటి క్రేజ్ అని ఎగ్జిబిషన్ నిర్వాహకులు చెబుతున్నారు.

అందుకే మార్కెట్లో ఇలాంటి ఫ్యాన్సీ నెంబర్ల నోట్లకి భారీ డిమాండ్ ఉంటుంది. పాతబస్తీ ప్రాంతంలో ఎక్కువగా ఉండే ముస్లింలు ఈ ప్రదర్శనకు ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే 000786, 786786 నెంబర్లతో పాటు 444444, 666666 నెంబర్లకు కూడా ఇక్కడ భారీ డిమాండ్ ఉందని నిర్వాహకులు అంటున్నారు. ఏపీజే అబ్దుల్ కలాం ఆజాద్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఎగ్జిబిషన్ ఈ నెల 23వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. తమ వద్ద పురాతన నాణేలు, కరెన్సీని ఎగ్జిబిషన్‌లో విక్రయించవచ్చని.. అదే విధంగా ఖరీదు చేయవచ్చని నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఈ ఎగ్జిబిషన్ ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు.

భూతలస్వర్గం పహల్‌గామ్.. అలాంటి మినీ స్విట్జర్లాండ్‌లో దుర్మార్గుల దుశ్చర్య..

న్యూఢిల్లీ : ఆహా..! ఏమా ప్రకృతి సౌందర్యం..! చుట్టూ పచ్చని పచ్చిక భూములు, స్వచ్ఛమైన గాలి, స్పష్టమైన నీలి ఆకాశం, మండు వేసవిలోనూ పాలనురగల పరవళ్లు. మంచు కొండలే పిలుస్తున్నాయా అనేలా అద్భుత అనుభూతి కలిగించే వాతావరణం. అదే కశ్మీర్‌లోని హెవెన్ ఆన్ ఎర్త్‌గా పిలవబడే పహల్‌గామ్. మినీ స్విట్జర్లాండ్‌గానూ పిలుచుకునే భూతలస్వర్గం.. పహల్‌గామ్.. జమ్ముకశ్మీర్‌లోని అద్భుత పర్యాటక ప్రాంతం. స్వర్గమే భూమిపైకి దిగి వచ్చిందా అన్నట్టుగా ఉండే ప్రకృతి సోయగం. వేడి వాతావరణంలో చల్లటి ప్రదేశానికి.. చల్లటి వాతావరణంలో మంచు కురిసే ప్రాంతానికి వెళ్లాలనిపిస్తే% పహల్‌గామ్ వెళ్తే సరిగ్గా సరిపోతుంది. జనవరి నుంచి మార్చి వరకు మంచు ముచ్చటగొలిపేలా చేస్తే.. ఏప్రిల్ నుంచి జూన్ వరకూ పచ్చదనం మంత్ర ముగ్దుల్ని చేస్తుంది.అమెరికా, కెనడా, రష్యా, స్విడ్జర్లాండ్‌లో ఎలాగైతే మంచు ముద్దలుగా కురుస్తుందో అలాంటి అందమైన ప్రదేశమే పహల్గామ్. ఇక్కడ కనిపించే హిమపాతాలు స్వర్గాన్ని గుర్తుకుతెచ్చేలా ఉంటాయి. నిశ్శబ్ద వాతావరణం, గాలి కాలుష్యం లేకుండా ఎంతో ఆహ్లాదాన్నిస్తుంది. జీవితంలో మర్చిపోలేని అనుభూతిని కలిగిస్తుంది పహల్‌గామ్. అలాగే చార్‌ధామ్ యాత్ర కూడా ఇక్కడి నుంచే మొదలవుతుంది. పహల్‌గామ్‌లో ఎన్నో చూడవలసిన ప్రదేశాలున్నాయి. డెస్పరేట్ వ్యాలీ, అరు వ్యాలీ, చందన్వాలీ, లిడర్ పార్క్, కొలాహొయ్ హిమానీనదం వంటి ప్రదేశాలను చూడ్డానికి రెండు కళ్లు సరిపోవు. ఇటు సరస్సులకు ఏం తక్కువ కాదు పహల్‌గామ్. తులియన్ సరస్సు, శేషనాగ్ సరస్సు , టార్సార్ వంటి సరస్సులు నిర్మలమైన సౌందర్యానికి ప్రసిద్ధి.ఇంతటి ప్రకృతి అందాలు ఉన్నాయి కాబట్టే పర్యాటకులు క్యూ కడుతున్నారు. ఫోటోగ్రఫీ, పిక్‌నిక్‌ల కోసం దేశవిదేశాల నుంచి ప్రకృతి ప్రేమికులు తరలివస్తున్నారు. గుర్రాలు, కాలినడకన మాత్రమే చేసుకునే ఈ ప్రాంతాన్ని ఒక్కసారైనా చూసేందుకు ఉవ్విళ్లూరుతుంటారు దేశ, విదేశీయులు.అలాంటి భూతల స్వర్గం పహల్‌గామ్‌లో ఉగ్రదాడి.. యావత్ దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. అమాయకుల ప్రాణాలే టార్గెట్‌గా రెచ్చిపోయిన ముష్కరులు అత్యంత హేయంగా కాల్పులకు తెగబడ్డారు. ఆర్తనాదాలు చేస్తున్నా.. తమను వదిలేయమని బతిమాలినా.. ఏమీ చేయొద్దంటూ కాళ్లావేళ్లా వేడుకున్నా ఆ కిరాతకులు వదల్లేదు. విచ్చలవిడిగా కాల్పులు జరిపి 28 మందిని టూరిస్టులను బలితీసుకున్నారు. వీరిలో ఇద్దరు విదేశీయులు గాయపడ్డారు. దాదాపు 20 మందికి పైగా గాయపడ్డారు. కాగా.. ఉగ్రదాడితో.. జమ్మూ కశ్మీర్‌లో హై అలర్ట్ ప్రకటించారు. అన్ని పార్టీలు బంద్‌కు పిలుపునిచ్చాయి..ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు.. అణువణువూ గాలిస్తున్నాయి.. నింగి, నేల ఏదీ వదలడం లేదు. కొండలు, గుట్టలు, అనుమానాస్పద ప్రాంతాల్లో.. క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇండియన్ ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, వాయుసేన బలగాలు కూంబింగ్‌లో పాల్గొంటున్నాయి. మరోవైపు.. దేశవ్యాప్తంగా ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసనలు కొనసాగుతున్నాయి. బిహార్ పాట్నాలో పాక్ ఫ్లాగ్, పాకిస్తాన్ ప్రధాని ప్లకార్డులను దగ్ధం చేశారు. ఉగ్రవాదులను పాక్ పెంచి పోషిస్తుందంటూ నినాదాలు చేశారు. పాక్‌కు తగిన బుద్ధి చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

అంజన్న సన్నిధిలో ఆకలితో అలమటిస్తున్న వానరాలు.. కొండగట్టులో కోతుల అవస్థలు!

హైదరాబాద్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో కోతుల సందడి ఎక్కువగానే ఉంటుంది. ఇక్కడ అంజనేయస్వామి వారు కొండపైన కొలువై ఉన్నారు. చుట్టూ పచ్చని చెట్లు, అటవీ ప్రాంతం కావడంతో చాలా యేళ్లుగా ఇక్కడ కోతుల సంఖ్య పెరుగుతునే ఉంది. ఎటు చూసిన కోతులు సంచరిస్తాయి. అయితే క్రమ క్రమంగా చెట్లు అంతరించిపోవడంతో కోతుల జనావాసాల్లోకి వస్తున్నాయి.ఈ నేపథ్యంలో కోతుల ఆహారం కోసం గతంలో కొండ కింద మంకీ ఫుడ్ కోర్టును ఏర్పాటు చేశారు. కానీ ఒక్క పండ్ల మొక్క నాటలేదు. దీంతో గుడి ప్రాంతంలో సంచరిస్తున్న వానరాలు ఆహారం కోసం వేట కొనసాగిస్తున్నాయి. భక్తులు ఏమైనా తీసుకొస్తే లాక్కెళు న్నాయి. అంతేకాకుండా.. అప్పుడప్పుడు దాడులకు దిగుతున్నాయి. కోతులకు కడుపు నింపేందుకు దేవస్థానం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఆకలితో అల్లాడిపోతున్నాయి కోతులు.జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వాం దేవస్థానానికి ప్రతి రోజూ పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. ఇతర రాష్ట్రాల నుంచీ.. ఇక్కడికి వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. ఇక్కడ కొండపైన కొలువై ఉన్న అంజనేయస్వామి ఆలయానికి వందల సంవత్సరాల చరిత్ర ఉంది. ఇక్కడ చాలా యేళ్లుగా కోతులు ఉన్నాయి. అయితే.. గతంలో.. కొండపైన భారీ వృక్షాలు.. వివిధ రకాల పండ్ల చెట్లు ఉండటంతో.. ఎలాంటి సమస్య రాలేదు. అయితే అటవీ విస్తీర్ణం తగ్గడంతో పాటు పండ్ల చెట్లు కనుమరుగువుతున్నాయి. దీంతో కోతులన్నీ ఇక ఆలయానికి చేరుకుంటున్నాయి. మొత్తం ఆలయ పరిసర ప్రాంతాల్లోనే కోతులు సంచరిస్తున్నాయి. 15 యేళ్లుగా కోతులు భక్తులను ముప్పితిప్పలు పెడుతున్నాయి.ఈ నేపథ్యంలోనే కోతుల ఆహారం కోసం గతంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. కొండ కింద.. మంకీ ఫుడ్ కోర్టును ఏర్పాటు చేశారు. ఇందులో వివిధ రకాల పండ్ల మొక్కలు పెంచి.. వాటిని అక్కడికి తరలిస్తామని నిర్ణయం తీసుకున్నారు. కానీ, కేవలం బోర్డు మాత్రమే ఏర్పాటు చేశారు. తరువాత ఇక్కడ ఎలాంటి పండ్ల మొక్కలు నాటలేదు. ఆహారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో కోతులన్నీ కొండపైన తిష్ట వేస్తున్నాయి. కొండ సమీపంలో చెట్లు ఉన్నా.. అధికంగా కలప చెట్లు ఉంటాయి. పండ్ల చెట్లు లేవు. దీని కారణంగా భక్తులను వానరాలు టార్గెట్ చేస్తున్నాయి. కడుపు నింపుకోవడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నాయి. భక్తుల చేతిలో ఏం ఉంటే.. అవి ఎత్తుకొని వెళ్తున్నాయి.ఇక్కడ ప్రసాదం తీసుకోవాలంటే.. భక్తులు భయపడుతున్నారు. అంతేకాకుండా చాలా మంది భక్తులు స్వామి వారి సన్నిధిలో గడుపుతారు. వంట చేసుకోవడం కూడా ఇబ్బందిగా ఉంది. ఆహార పదార్థాలు ఎత్తుకొని వెళ్తున్నాయి. భక్తులు చేతిలో కర్ర పట్టుకొని కాపాలా ఉంటున్నారు. ముఖ్యంగా కొండగట్టులో ఎలాంటి పండ్ల చెట్లు లేకపోవడంతో భక్తులు ఇచ్చే ఆహారంపై ఆధారపడి జీవిస్తున్నాయి. ఎండకాలంలో.. ఆహారం కోసం మరింత ఇబ్బంది పడుతున్నాయి.అయితే, కొంత మంది భక్తులు.. ఇక్కడికి వచ్చి వివిధ రకాల పండ్లు ఇక్కడికి వచ్చి కోతులకు పెడుతున్నారు. కానీ.. అ ఏమాత్రం సరిపోవడం లేదు. సహజంగానే హనుమాన్ ఆలయాల వద్ద ఎక్కువగా కోతులు ఉంటాయి. వాటికి కడుపు నింపేందుకు అధికారులు ఎలాంటి ఆలోచన చేయడం లేదని భక్తులు మండిపడుతున్నారు. పెద్ద ఎత్తున పండ్ల మొక్కలు నాటి.. కోతుల జోన్ ఏర్పాటు చేసి వాటికి ఆహారాన్ని అందించాలని భక్తులు కోరుతున్నారు. ప్రతి రోజూ ఇక్కడ కోతులు రంగం చేస్తున్నాయి. ఒక్కసారి కోతి పైకి వస్తే.. చేతిలో ఏం ఉన్న వదిలిపెట్టి వెళ్తారు. గతంలో చేతిలో ఉన్న బ్యాగ్‌లు, సెల్‌పోన్లు ఎత్తుకెళ్లిన సందర్భాలు ఉన్నాయి. వాటిని మళ్లీ కోతుల నుంచీ తీసుకోవడానికి భక్తులు నానా తంటాలు పడాల్సి వస్తుంది.అయితే.. మంకీ ఫుడ్ కోర్టును అభివృద్ధి చేసి, భారీగా పండ్ల మొక్కలు పెంచితే తప్ప కొంత మేరకు భక్తులకు బాధలు తప్పేలా లేవు. లేదంటే.. భయం.. భయంగానే భక్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక్కడ కోతులు ఎక్కువగా ఉన్నాయని, చేతిలో ప్రసాదం పట్టుకుంటే ఎత్తుకొని వెళ్తున్నాయని భక్తులు అంటున్నారు. చాలా జాగ్రత్తగా తీసుకొని వెళ్తున్నామని చెబుతున్నారు. పిల్లలు భయపడుతున్నా రని అంటున్నారు. కోతుల కోసం.. పెద్ద ఎత్తున పండ్ల మొక్కలు నాటి, వాటికి ఆహారాన్ని అందించాలని భక్తులు కోరుతున్నారు.

అచ్చం 'దృశ్యం' సినిమాను తలపించిన కానిస్టేబుల్ మర్డర్ స్కెచ్..! చివరికి ఇలా జరిగిందేంటి?

హైదరాబాద్: ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడి హత్య మూడు జిల్లాల్లో కలకలం రేపింది. కంచె చేనును మేస్తే కాపుకాసే వారెవరన్నట్లు ఓ కిరాతక కానిస్టేబుల్ పక్కా ప్లాన్ వేసి హతమార్చి అచ్చం దృశ్యం సినిమాను చూపించాడు. కానీ పోలీసుల విచారణలో ఆ కంత్రీగాడి మర్డర్ స్కెచ్ కథ అంతా బయటపడి అడ్డంగా బుక్ అయ్యాడు. అతనితో సుపారి తీసుకుని అభం శుభం ఎరుగని యువకుడిని హతమార్చిన ముఠా అరెస్ట్ అయ్యారు. చివరికి వివాహేతర సంబంధమే ఇంతటి విషాదానికి కారణమైంది. మృతుడి సొంత పిన్ని మర్డర్ ప్లాన్‌లో పాత్రధారి కావడంతో గ్రామస్తులు ఆమెను చితకబాది పోలీసులకు అప్పగించారు. హంతక ముఠాను అరెస్టు చేసిన పోలీసులు కటకటాల వెనక్కు నెట్టారు.ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన సాయిప్రకాష్ అనే యువకుడు చేయూత స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్నాడు. అనేక సేవా కార్యక్రమాలతో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న ఈ యువకుడు వరంగల్ ఉమ్మడి జిల్లాలో సుపరిచితుడు. ఏప్రిల్ 15వ తేదీన తన కారులో వెంకటాపురం నుండి హనుమకొండకు వచ్చిన సాయిప్రకాష్ అకస్మాత్తుగా అదృశ్యమైపోయాడు. అతను ఏమైపోయాడో తెలియదు. అతని కారు ఏమైపోయిందో అడ్రస్ లేకుండా పోయింది. సెల్‌ఫోన్ నెట్‌వర్క్ లొకేషన్ ఆంధ్రప్రదేశ్ లోని పాలకొల్లులో చూపిస్తుంది. ఈ క్రమంలో సాయిప్రకాష్ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.హనుమకొండ పోలీసు స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు విచారణలో నివ్వెరపోయే నిజాలు గుర్తించారు. సాయిప్రకాష్ హత్యకు గురైనట్లు గుర్తించారు. గతంలో వెంకటాపురం పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన శ్రీనివాస్ అనే ఓ కానిస్టేబుల్ సాయిప్రకాష్ చిన్నమ్మ నీలిమతో వివాహేతర సంబంధ పెట్టుకున్నాడు. ఆ వ్యవహారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సాయి ప్రకాష్ అతన్ని సస్పెండ్ చేయించాడు. దీంతో అతనిపై కక్ష పెంచుకున్న శ్రీనివాస్ పక్కా ప్లాన్‌తో మర్డర్ స్కెచ్ వేశాడు. ఏప్రిల్15వ తేదీన హనుమకొండకు వచ్చిన సాయిప్రకాష్‌ను మట్టుపెట్టాలని ప్లాన్ చేశాడు శ్రీనివాస్.అప్పటికే ఒక నలుగురు వ్యక్తులకు సుపారీ ఇచ్చిన శ్రీనివాస్ వారితో సాయిప్రకాష్ కారును ఆటోలో ఫాలో అయ్యారు. హన్మకొండలోని గోపాలపూర్ సమీపంలో ఆటోతో కారును ఢీ కొట్టి, ఆ గ్యాంగ్ అంతా అతని కారులో ఎక్కారు. కారులోనే విచక్షణారహితంగా కొట్టి, అతన్ని శాలువాతో గొంతు నులిమి చంపేశారు.అదే కారులో హుస్నాబాద్ మార్గంలో వెళ్లి హుస్నాబాద్ సమీపంలోని ఒక వ్యవసాయ బావిలో డెడ్ బాడీని పడేశారు. ఏప్రిల్ 17వ తేదీన స్థానికులు బావిలో డెడ్ బాడీని గుర్తించారు. హుస్నాబాద్ పోలీసులు అతను ఎవరా అని ఆరా తీశారు. కానీ ఆ డెడ్ బాడీ ఎవరిదో గుర్తుపట్టలేకుండా ఉండటంతో హుస్నాబాద్ మున్సిపల్ సిబ్బంది అక్కడే ఖననం చేశారు. అయితే హనుమకొండ పోలీసుల విచారణలో నివ్వెరబోయే నిజాలు బయటపడ్డాయి. చివరికి కానిస్టేబుల్ శ్రీనివాస్ అదుపులోని తీసుకున్న పోలీసులు ఈ మర్డర్ స్కెచ్ వెనుక అసలు కథను రాబట్టారు. తన వివాహేతర సంబంధాన్ని బయటపెట్టి సస్పెండ్ చేయించాడనే కక్షతో అతన్ని హత్య చేయించినట్లు విచారణలో తేలింది.అయితే పోలీసుల అటెన్షన్ డైవర్ట్ చేయడం కోసం అచ్చం దృశ్యం సినిమా తరహాలో స్కెచ్ వేశారు. మృతుడి సెల్‌ఫోన్ ఓ రైలులో పారేశారు. ఆ రైలు పాలకొల్లు వెళ్లేసరికి స్విచ్ ఆఫ్ అయిపోయింది. పోలీసుల విచారణలో చివరిసారి లొకేషన్ పాలకొల్లు చూపించడంతో అంతా పాలకొల్లు వైపు దృష్టి పెట్టారు. కానీ కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకోవడంతో అసలు కథ బయటపడింది. అతనితోపాటు డెవిలీ సాయి, అరుణ్ కుమార్, అఖిల్, రాజు అనే నలుగురితో సహా కానిస్టేబుల్ ప్రియురాలు నిర్మలను కూడా పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఒక ఎయిర్ ఫిస్టల్, ఒక కారు, రెండు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు.అయితే ఈ యువకుడి హత్యకు అతని చిన్నమ్మ నిర్మల కారణమని తెలియడంతో అరెస్ట్‌కు ముందు ఊరంతా భగ్గుమన్నారు. వెంకటాపురం గ్రామానికి చెందిన ప్రజలు, ఆమె భర్త ఆమెను జుట్టు పట్టుకుని చితకబదారు. చెప్పులతో కొట్టుకుంటూ రోడ్డుపై తీసుకెళ్లి వెంకటాపురం పోలీసులకు అప్పచెప్పారు.అనేక సేవా కార్యక్రమాలతో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న సాయిప్రకాష్ హత్య నేపథ్యంలో వెంకటాపురంలో విషాద వాతావరణం అలముకుంది. వ్యాపార సంస్థలతోపాటు ఊరంతా స్వచ్ఛందంగా బంద్ పాటించి సాయి ప్రకాష్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు..ఆ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

A cultural gesture or a strategic reachout?

United States Vice President JD Vance's three-day visit to India might appear on the surface as a cultural homecoming for his family, but beneath the surface lies a layer of strategic nuance that reflects the evolving dynamics of India-US relations —particularly amid the backdrop of Donald Trump's sanctions policy. Vance's India trip is being billed as a family-focused tour, with cultural visits to Jaipur and Agra aimed at helping his children connect with their Indian heritage through their mother, Usha Chilukuri Vance.However, even such personal diplomacy carries weight. As the highest-ranking US official to visit India under the current administration, his presence alone sends a strong signal: despite recent tensions and Trump-era trade policy headwinds, the US values its long-term strategic relationship with India.While the official itinerary includes only one major formal engagement — a meeting with Prime Minister Narendra Modi followed by a state dinner — the subtext of that conversation is expected to be significant. Trade negotiations between the two nations remain in a delicate phase, especially with Trump's reciprocal tariffs on Indian goods paused only temporarily until July. The resumption or removal of those tariffs hinges on political will from both sides. Vance's visit offers a diplomatic window for quiet discussions, signalling a willingness from Washington to keep dialogue channels open even if the Trump administration's broader rhetoric leans toward economic nationalism.Vance's visit comes just weeks after Director of National Intelligence Tulsi Gabbard's trip to India, indicating a deliberate staggered engagement from Trump's key officials. Vance's attendance at regional and business forums in Jaipur, including a speech at the Rajasthan International Centre, and his interactions with political figures, provide an opportunity to reinforce bilateral ties beyond just military or economic frameworks.His presence also comes at a time when Modi is preparing for a high-profile visit to Saudi Arabia, underscoring how both nations are recalibrating their global engagements and seeking balance in a multipolar world order. Vance's India stop, sandwiched between Italy and other key visits, thus plays a quiet yet strategic role in maintaining American visibility in the Indo-Pacific theatre.By prioritising a family-led cultural immersion alongside limited political engagements, Vance is walking a fine line. It's a display of soft power — highlighting shared values, people-to-people ties, and the significance of diaspora connections — while also reaffirming the transactional, interests-based nature of current US foreign policy under Trump.The symbolic guard of honour, shopping trips for Indian handicrafts, and visits to Jaipur's heritage sites are diplomatic gestures that soften the harder edges of policy friction. This duality makes Vance's visit a potent blend of optics and opportunity. Whether Vance's trip translates into tangible outcomes on trade or security remains to be seen. But the fact that his first visit to India is being positioned as a cultural one, while quietly engaging on serious policy matters, reflects the Biden-Trump transition's lingering complexities — and how Vance is being groomed not just as a vice president, but as a statesman with cross-cultural appeal.In a time of strained alliances and recalibrated partnerships, JD Vance's India visit is a quiet assertion: that while policy may shift, relationships endure — and sometimes, it's the personal visits that pave the way for political resets. As India and the United States navigate a landscape marked by shifting alliances and political flux, visits like Vance's offer more than ceremonial value. They signal intent, test the waters of diplomacy and often sow the seeds for future policy recalibration. In an age when optics can drive narrative, such symbolic overtures may well prove to be the quiet bridges over turbulent geopoliti-

Why India must cut GST on farm equipment?

As rural labour dwindles and food security demands rise, mechanisation is no longer optional — it's imperative. Yet the very tools needed to modernise farming are taxed more than luxury items, placing an unjust burden on small and marginal farmersIndia's agricultural sector, the backbone of rural livelihoods, is at a critical juncture. The transition to modern and mechanised farming is no longer a choice but is necessary to ensure food security, optimise productivity, and improve farmers' incomes. Yet, a significant bottleneck hampers this transition — the irrational Goods and Services Tax (GST) structure on tractors and other agri-implements.Today, farm equipment is taxed at 12 per cent, more than a luxury watch is taxed at 5 per cent. For a small or marginal farmer purchasing a low-horse-power tractor costing Rs 5-7 lakh, this means paying Rs 60,000 to Rs 84,000 upfront as GST alone — a prohibitive cost for most. This, in turn, delays the mechanisation process in areas where it is needed the most.

Pre-GST Scenario Was More Farmer-Friendly

Before the implementation of GST on July 1, 2017, tractors and most agri-implements were exempt from excise duties and subject to only 4-6 per cent Value Added Tax (VAT), depending on the state. Fertilisers, an essential element of agriculture, were previously taxed at 6 per cent (1 per cent excise and 5 per cent VAT). In the GST regime, the introduction of a 12 per cent GST rate on fertilisers was reduced to 5 per cent. However, on agricultural machinery still, 12 per cent GST disrupted the affordability landscape, disproportionately impacting small and marginal farmers, who make up over 86 per cent of India's total landholdings and are responsible for producing more than 60 per cent of the country's food grains.While GST has unified the country's indirect tax system, it has also inadvertently penalised these vulnerable farmers by making essential farm tools more expensive. Rationalising GST to 5 per cent or even zero for tractors, their components, and agri-implements would significantly ease their financial burden

and accelerate rural mechanis ation.Haryana's Chief Minister Nayab Singh Saini has recently written to the Union Finance and Agriculture Minister seeking GST exemption on 10 essential farm implements like rotavators, zero-till drills, super-seeders, straw-balers, and tractor-mounted spray pumps — a move and other states CMs should also collectively endorse.

Policy Contradictions: Subsidise on One Hand, Tax on the Other

The contradiction is glaring. The Government's flagship schemes, like the Rashtriya Krishi Vikas Yojana (RKVY) and the Sub-Mission on Agricultural Mechanisation (SMAM), offer subsidies of up to 50 per cent on machinery such as tractors, combine harvesters, sugarcane harvesters, cotton pickers, for establishing custom hiring centres (CHCs) and also to individual farmers for buying pump sets, tractor mounted sprayers, zero till and seed drills. Yet, these efforts are undermined when the same equipment attracts a steep GST rate.A reduced GST rate on farm machinery will empower smallholder farmers and reduce the Government's subsidy burden. Lowering upfront taxes means farmers can buy machines at more reasonable prices, translating into more minor subsidy requirements for the Government.

Inconsistencies in the Green Energy Push

The policy incongruities extend to the renewable energy sector as well. Renewable energy devices such as solar panels, biogas plants, and windmill components attract only 5 per cent GST to promote sustainability. Electric vehicles (EVs) also enjoy a 5 per cent GST and a 15 per cent discount on third-party insurance premiums. Yet, electric tractors — vital for reducing agriculture's carbon footprint — are taxed at 12 per cent GST, the same as diesel tractors, and do not qualify for any insurance premium relief. According to a study by the International Council on Clean Transportation (ICCT), aligning electric tractors with EV incentives could reduce the price gap between electric and diesel tractors by nearly 40 per cent, helping India make a greener shift in agriculture.

The Urgency for Mechanisation

Mechanisation is the key to addressing India's agricultural productivity paradox. Despite India being the world's second-largest agricultural producer, only 47 per cent of its farming processes are mechanised, compared to 95 per cent in the United States, 75 per cent in Brazil, and 57 per cent in China. At this pace, India will need at least 25 more years to reach comparable levels.Labour shortages due to rural-to-urban migration have further exacerbated the crisis. The share of the agricultural workforce has dropped from59 per cent in 1991 to just 39 per cent in 2023. Mechanisation is essential to offset this shrinking labour force, increase yields, reduce drudgery, and make farming more attractive to rural youth.

Limited uptake

Tractors dominate India's farm equipment market, while implements such as harvesters, seed drills, tillers, and planters account for only 15-20 per cent of the market share. This limited uptake is due to the prohibitive costs and a lack of awareness about the productivity benefits of modern equipment.The Government and multilateral agencies are already focusing on mechanisation schemes. However, these interventions will not reach their full potential unless complemented by lower taxation.Farm mechanisation is not merely about replacing manual labour; it is about optimising inputs, improving efficiency, and securing rural incomes in a challenging agrarian landscape. It is time for the GST Council to undertake an urgent review of agri-implement tax slabs. A uniform GST rate of 5 per cent or zero on all agricultural machinery and their components would make mechanisation affordable for small and marginal farmers, stimulate demand in under-mechanised regions, encourage the adoption of green technologies like electric tractors, and reduce Government subsidy outflows in the long run. The 'magical' character of farm mechanisation needs a booster dose. Rationalising GST will empower farmers, create rural entrepreneurship opportunities via CHCs, and help India achieve sustainable development goals. It will bridge the mechanisation gap and unlock the true potential of Indian agriculture. Mechanisation is the future, but affordability is the key.India's agricultural future hinges on widespread mechanisation, yet high GST rates on essential farm equipment act as a major roadblock. Small and marginal farmers — who form over 86 per cent of India's agrarian base — are unfairly burdened by the 12 per cent GST on tractors and implements, a rate higher than that on luxury items. This policy contradiction undermines Government subsidies offered through schemes like RKVY and SMAM, inflating costs and stalling progress. Haryana's call for GST exemption on key implements is a step in the right direction that other states must support. The mismatch extends to green technologies too — electric tractors face the same GST rate as diesel ones, with none of the incentives that electric vehicles enjoy. This hinders both affordability and sustainability goals.Meanwhile, India's mechanisation rate lags behind other major agricultural economies, slowed further by rural labour shortages and high upfront machinery costs. Rationalising GST to 5 per cent or zero for all agricultural equipment is critical. It would ease financial pressure on farmers, reduce Government subsidy burdens, and accelerate the adoption of both conventional and green technologies. Mechanisation is not a luxury — it's a necessity. Affordability, enabled through fair taxation, is the key to unlocking a more productive, sustainable, and prosperous agricultural future.

RTI amendment erodes transparency

By removing the public interest safeguard from Section 8(1)(j), the amendment now imposes a blanket exemption on all personal data — even when linked to public duties — thereby crippling the citizen's ability to hold public officials accountableThe recent amendment to the Right to Information (RTI) Act, 2005, through the Digital Personal Data Protection (DPDP) Act, 2023, marks a pivotal retreat from the transparency regime that India painstakingly built over nearly two decades. By shielding personal information under a blanket exemption, the Modi Government has altered the balance between privacy and the public's right to know. The operation of the RTI Act — informed by several judgments by the Supreme Court and High Courts — has shown that personal information not related to public activity was already protected.It underlines that there was already sufficient judicial restraint in place to protect genuinely private data. Landmark rulings like Girish Deshpande vs CIC (2013), and the Puttaswamy (2017) privacy judgment, drew clear boundaries between personal data and information relevant to public interest. Courts consistently held that

unless the disclosure of personal information served a larger public cause, it should be denied.Therefore, the amendment was not needed and shows legislative overreach, reflecting mistrust in judicial discretion. It signals a shift from a principle-based regime to a bureaucratic shield where no scrutiny is possible. The amendment now legalises the denial of information that courts had earlier allowed when public interest was evident-setting a regressive precedent that may encourage arbitrariness and corruption.The SC judgment reinforces that safeguarding personal privacy and promoting institutional transparency are not mutually exclusive but are jointly essential.This point underscores a vital democratic balance. The Supreme Court, especially in the Puttaswamy case, held that privacy is a fundamental right but not an absolute one; it must be balanced with transparency, especially when public interest is involved. The original RTI Act embodied this balance by permitting the release of personal information where larger institutional accountability or public interest was at stake.The amendment breaks this balance by giving unchecked primacy to privacy, even when it is used as a smokescreen to hide inefficiency, nepotism, or corruption. For instance, public access to officials' attendance, disciplinary records, or property details — which can reveal disproportionate assets — would now be blocked.The implication is that institutions become unanswerable to the public, reducing the citizen's role from a watchdog to a mute spectator.The sweeping changes have been introduced through the Digital Personal Data Protection (DPDP) Act, 2023, which amended Section 8(1)(j) of the RTI Act. Earlier, this section exempted disclosure of personal information unless there was an overriding public interest. The amendment removes this public interest override and comprehensively exempts all personal data from disclosure under RTI, regardless of its connection to public duties. It is a fundamental shift from a "case-by-case" evaluation to an "absolute bar" on access to personal information, thereby hollowing out the core of the RTI regime.The implication is grave: details about the conduct, performance, assets, and public duties of Government officials — even when crucial to detect corruption-can now be shielded from public scrutiny under the excuse of "Privacy". It turns the RTI from a transparency-enabling instrument into a tool riddled with opaque exemptions, undermining citizens' ability to hold officials accountable.This proviso was a crucial equaliser — it mandated that any information which cannot be denied to Parliament or a State Legislature should not be denied to a citizen.Its removal gives disproportionate access to legislators while stripping ordinary citizens of equal standing in accessing information. It opens the doors for selective transparency, where MPs and MLAs can access sensitive Government information while citizens are stonewalled.

India bolsters ties with Sri Lanka

As China deepens its presence through major investments, India is doubling down to protect its strategic interests — offering aid, infrastructure to send a message that it is Sri Lanka's most reliable partnerAmid the intensifying India–China battle for influence in Sri Lanka, New Delhi has reason to be satisfied following the recent two-day state visit of Prime Minister Narendra Modi to the island nation during which economic, defence, and energy ties with an important neighbour were shored up. India's strategic interests are intrinsically tied with those of Sri Lanka, hence the need to maintain close and robust bilateral relations with it. New Delhi also sought to convey to the Anura Kumara Dissanayake — led Government the message, yet again, that it can reap greater benefits from India, which is a reliable friend.The underlying message herein being that China isn't one. It was also conveyed to Colombo once again that protecting India's security interests as well as its own should be of paramount importance. Towards this end, New Delhi also extracted from President Dissanayake an assurance, yet again, that he will keep in mind India's security interests.To New Delhi's undoubted relief, President Dissanayake reiterated that he will not allow Sri Lankan territory to be used in any manner that will threaten India's security interests. For now, the Dissanayake Government appears to be walking the talk on this account going by news reports that Sri Lanka cancelled a joint naval exercise with India's arch-foe Pakistan, which was to be held in the waters off the strategically located Trincomalee, not too far from the Indian coastline. But not before New Delhi intervened and made its security concerns known, following which the exercise — which was to have been held around the dates PM Modi was to visit the island nation — was scrapped. Given its strategic imperatives in the Indian Ocean Region (IOR), it's essential for New Delhi to consolidate its influence in Sri Lanka where India no longer holds sole sway, and to maintain robust ties with the new Government in place there.In its outreach to the island nation, New Delhi is also seeking to burnish its credentials as a leader of the Global South, projecting itself as a dependable partner for nations facing economic hardship, and who need not fear falling into a debt trap as is often the case when they avail of loans from China.During the PM's visit, there was also important messaging for Colombo about the perils of hob-nobbing too closely with Beijing, with PM Modi stating during the visit, "We have shared security interests. The security of both countries is inter-connected and co-dependent." As a maritime neighbour in the Indian Ocean straddling vital sea lanes, New Delhi knows that Chinese expansionism can pose a strategic threat to both India and Sri Lanka.The spreading tentacles of China's Belt and Road Initiative (BRI) in Sri Lanka too have given New Delhi sleepless nights. As China's footprints in Sri Lanka increase, New Delhi knows well that it cannot afford to let its guard down vis-à-vis Beijing as the latter builds deep inroads into India's immediate and extended neighbourhood.This has forced India to redouble its efforts to ramp up its engagement and provide all manner of development assistance to countries in its neighbourhood so that they remain within its sphere of influence. In the case of Sri Lanka, India provided financial assistance totalling $4.5 billion in 2022 and 2023 to it during its post-pandemic economic meltdown. This played a vital role in helping Sri Lanka obtain an IMF bailout. India's outreach to the



Dissanayake Government has also seen it convert $20.66 million given as lines of credit into grant assistance to reduce Sri Lanka's debt burden. All this, plus New Delhi's willingness to help Sri Lanka achieve economic stability, is possibly what has helped it forge close ties thus far with the Dissanayake Government. Despite pursuing a policy of 'Neighbourhood First,' India's strategic space in the IOR is increasingly shrinking amidst a relentless Chinese onslaught. Though India has coined the new term 'Mahasagar' (Mutual and Holistic Advancement for Security and Growth Across Regions) replacing the earlier coinage of 'Sagar' (Security and Growth for All) for countries in the IOR, containing China's influence remains a challenge. India's efforts don't always bear fruit, especially when China-leaning Governments are in power in the neighbourhood. Besides, the offer of Chinese loans and financial assistance to build infrastructure is too tempting to resist for cash-strapped neighbours of India struggling to execute mega projects.In the case of Sri Lanka, the Left-leaning Dissanayake has adroitly managed to balance his country's diplomatic ties with the two Asian giants in the six months since he took charge. It also means that the island nation for now is seeking to reap the benefits from the fierce India–China rivalry in Sri Lanka and the wider IOR. So if Dissanayake earlier this year managed to secure the largest-ever FDI (foreign direct investment) of $3.7 billion for his country from China for a state-of-the-art oil refinery at Hambantota to be built by Sinopec, he's being wooed by India as well in the area of energy security. PM Modi's visit saw the joint launch of the plan to build the Sampur solar power plant.It will be developed by the Trincomalee Power Company, which is a joint venture between Ceylon Electricity Board and India's NTPC. To boost the island nation's energy security, all the more imperative as it went through a crippling forex crisis post the pandemic — which meant huge fuel shortages — the visit saw a tripartite agreement between India, Sri Lanka, and the UAE to develop Trincomalee as a regional energy hub. India needs to consolidate its foothold in Trincomalee on the island nation's eastern coast and keep China at bay. With its huge natural harbour, Trincomalee is of immense geo-strategic import and has the potential to be developed as a naval base. India is also already jointly redeveloping with Sri Lanka World War II — era strategic oil tank farms in Trincomalee. Apart from Trincomalee, New Delhi is also keeping a close eye on another strategic port, the one in Kankesa nthurai, which lies not too far away from the Indian coastline. The port in Sri Lanka's Tamil-dominated northern province is close to the Indian coastline and is being "rehabilitated" with a $61.5 million grant assistance from India. Given its vital security stakes in Sri Lanka, a defence cooperation agreement with the island nation, the first between the two countries, inked during the visit would also help India counter Chinese moves in the region.



పహాల్గాం ఉగ్రదాడి ఎఫెక్ట్ - అనూహ్య నిర్ణయం..!

పహల్గాం ఉగ్రదాడి యావత్ దేశాన్ని కదలించింది. ముష్కరుల దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనను అందరూ ఖండిస్తున్నారు. ఘటన పైన కేంద్రం అప్రమత్తం అయింది. బాధితులకు అండగా నిలుస్తోంది. ఉగ్రవాదుల పైన కఠిన చర్యలకు సిద్దం అవుతోంది. ఈ ఘటన పైన క్రికెటర్లు స్పందించారు. బాధ్యులు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నారు. ఇదే సమయంలో ఈ రోజు జరగాల్సిన సన్ రైజర్స్ - ముంబాయి ఇండియన్స్ మ్యాచ్ వేళ కీలక నిర్ణయం తీసుకున్నారు.జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం లో ఉగ్రదాడిలో దాదాపు 30 మంది అమాయకులు ప్రాణాలు కోల్పో యారు. ఈ ఘటన పైన క్రికెటర్లు ఆవేదన వ్యక్తం చేసారు. ఘటనను ఖండించారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి బీసీసీఐ నివాళి అర్పించనుంది. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ టోర్నీలో భాగంగా సన్ రైజర్స్ - ముంబాయి మధ్య జరిగే మ్యాచ్ లో రెండు టీంల ఆటగాళ్లతో పాటుగా అంపైర్లు సైతం చేతులకు ఆర్మ్ బ్యాండ్స్ ధరించనున్నారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు మరణించిన వారికి సంతాపం తెలియ చేస్తూ ఒక్క నిమిషం మౌనం పాటించనున్నారు. ఈ రోజు మ్యాచ్ లో చీర్ గర్ల్ష్ ఉండకూడదని నిర్ణయంచారు.ఇక ఉగ్రదాడిపై భారత క్రికెటర్లు స్పందించారు. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ పోస్టులు పెట్టారు. టీం ఇండియా కోచ్ గౌత్ గంభీర్ ఈ ఘటన పైన స్పందిస్తూ.. " మృతుల కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా. ఘటనకు సంబంధించిన బాధ్యులు మూల్యం చెల్లించుకుంటారు. దీనిపై భారత్?తీవ్రంగా స్పందిస్తుంది" .. అంటూ ట్వీట్ చేసారు. ఐపీఎల్ గుజరాత్ కెప్టెన్ గిల్ స్పందిస్తూ.. " పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ఘటన హృదయాన్ని కలిచివేసింది. బాధితులు, వారి కుటుంబాల కోసం ప్రార్థిస్తాను. ఇలాంటి హింసకు మన దేశంలో స్థానం లేదు".. అని పోస్టు చేసారు.

రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ ఫిక్సింగ్ - నోరు విప్పిన బీసీసీఐ!

ఐపీఎల్‌లో ఫిక్సింగ్ ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. హైదరాబాద్‌కి చెందిన ఓ వ్యాపార వేత్త.. మ్యాచ్ ఫిక్సింగ్ కు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నాడని బీసీసీఐ హెచ్చరించిన కొద్ది రోజుల్లోనే, సొంత జట్టుపై రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ కమిటీ కన్వీనర్ జయదీప్ బిహానీ ఫిక్సింగ్ ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ ఆరోపణలపై తాజాగా బీసీసీఐ స్పందించింది.

అసలు ఏం జరిగిందంటే

ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ కు బ్యాడ్ టైమ్ నడుస్తోంది. ఇప్పటి వరకు 8 మ్యాచులు ఆడగా.. కేవలం రెండు మ్యాచుల్లో మాత్రమే గెలిచింది. పైగా చేతివరకు వచ్చిన విజయాలను కూడా చేజార్చుకుంటోంది. రీసెంట్ గా ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లపై తక్కువ పరుగుల తేడాతో ఓడింది ఆర్‌ఆర్. ఆఖరి ఓవర్లో కనీస పరుగులు చేయలేక పరాజయం పొందింది. దీంతో రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ కమిటీ కన్వీనియర్ జయదీప్ బిహానీ షాకింగ్ కామెంట్స్ చేశారు.రాజస్థాన్ రాయల్స్ జట్టుపై ఫిక్సింగ్ ఆరోపణలు చేశాడు. చిన్నపిల్లలు కూడా దీన్ని ఫిక్సింగ్ మ్యాచ్ అంటారని వ్యాఖ్యానించాడు. దీనిపై ఉన్నత స్థాయి విచరణ జరపాలంటూ డిమాండ్ చేశాడు. అయితే ఈ ఫిక్సింగ్ ఆరోపణలపై బీసీసీఐ తాజాగా స్పందించింది. ఐపీఎల్‌పై తమ నిఘా ఎప్పుడూ ఉంటుందని, రాజస్థాన్ క్రికెట్ చేసిన ఆరోపణలలో ఎలాంటి నిజం లేదంటూ బీసీసీఐ వర్గాలు స్పష్టత ఇచ్చాయి."రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ లో త్వరలోనే ఎన్నికల జరగబోతున్నాయి. దీని చుట్టూ ఎంతో డ్రామా జరుగుతోంది. ప్రతిఒక్కరికీ అటెన్షన్ కావాలి. ఇప్పటికే బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం 24 గంటల పాటూ ఐపీఎల్‌పై కన్నేసి ఉంచింది. రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు." అని బీసీసీఐకి చెందిన ఓ అధికారి తెలిపారు. కాగా, ఈ ఐపీఎల్ సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ ఆరంభం నుంచే మెరుగైన ప్రదర్శన చేయలేకపోతుంది. దీంతో రాజస్థాన్ మ్యాచ్‌లను వీక్షించే ప్రేక్షకులు తగ్గిపోయారు. సాధారణంగా రాజస్థాన్ మ్యాచ్‌లకు 1800 టికెట్ల కన్నా ఎక్కువగా అమ్ముడుపోయేవి. కానీ ఇప్పుడు వెయ్యి నుంచి 1200 వరకే టికెట్లు అమ్ముడుపోతున్నాయని తెలిసింది.

బలగం భామ వాటితో సరిపెడుతోంది..!

చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసిన వారికి పెద్దయ్యాక సినిమా ఆఫర్లు రావడం చాలా అరుదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా వాళ్లని చూసిన ఆడియన్స్ పెద్దయ్యాక వారు లీడ్ రోల్స్ చేసినా ఆడియన్స్ ఇంప్రెస్ అవుతారా లేదా అన్నది చెప్పడం కష్టం. అలా చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి సక్సెస్ అయిన తరుణ్ కూడా కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు చేసిన సినిమాల వల్ల ఫేడవుట్ అయిపోయాడు. ఇక చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి హీరోయిన్ గా కూడా చేసిన భామలు ఉన్నారు. వారిలో ఎవరు టాప్ రేంజ్ కి వెళ్లింది లేదు.ఈ క్రమంలో చైల్డ్ రోల్స్ చేసి మెప్పించిన కావ్య కళ్యాణ్ రామ్ మసూధ తో తిరిగి ఎంట్రీ ఇచ్చి బలగం సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. బలగం హిట్ తర్వాత ఒకటి రెండు సినిమాలు చేసిన కావ్య ఆ తర్వాత ఎందుకో అవకాశాలు అందుకోలేదు. సినిమా ఛాన్స్ లు ఎలా ఉన్నా అమ్మడు ఫోటో షూట్స్ తో మాత్రం కేక పెట్టిస్తుంది. సినిమాల్లో ఛాన్స్ లు రావాలంటే ఫోటో షూట్స్ తప్పనిసరి అనే విషయాన్ని కనిపెట్టిన అమ్మడు రకరకాల ఫోటో షూట్స్ తో రచ్చ రచ్చ చేస్తుంది.ఒక మోస్తారు ఇమేజ్ ఉన్న హీరోయిన్స్ కూడా సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో సూపర్ క్రేజ్ తెచ్చుకుంటారు. అందుకే కావ్య కళ్యాణ్ రామ్ కూడా అదే దారిలో అటు సినిమాల లెక్క ఎలా ఉన్నా సరే ఫోటో షూట్స్ విషయంలో మాత్రం చాలా ఫోకస్డ్ గా ఉంది. కావ్య ఫోటో షూట్స్ లో ఏదో తెలియని మ్యాజిక్ ఉంటుంది. అందుకే అమ్మడు ఎప్పుడు ఫోటో షూట్ చేసినా కూడా అది వైరల్ అవుతుంది. ముఖ్యంగా అమ్మడు శారీతో చేసే ఫోటో షూట్స్ కి ఫాలోవర్స్ పిచ్చెక్కిపోతున్నారు.తెలుగు హీరోయిన్స్ లో తనకంటూ ఒక సెపరేట్ ఐడెంటిటీ రావాలని ట్రై చేస్తున్న అమ్మడు ఫోటో షూట్స్ ని బ్లాక్ బస్టర్ అనిపిస్తుంది. ఐతే ఇలా ఫోటో షూట్స్ తో సరిపెట్టడమేనా సినిమాలు చేసేది ఏమైనా ఉందా అన్న కామెంట్స్ వినిపిస్తున్నా ఎవరు ఏమైనా అనుకోని తను చేసేది చేసుకుంటూ వెళ్తానని అంటుంది అమ్మడు. అంతేకాదు ఖాళీగా ఉన్నాం కదా అని ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమా చేయకుండా కథల విషయంలో ఆచి తూచి అడుగులేస్తుంది కావ్య. అందుకే వరుస సినిమాలు చేయట్లేదని తెలుస్తుంది. మరి కావ్య కళ్యాణ్ రాం నెక్ట్స్ సినిమా ఏది అవుతుంది. ఫోటో షూట్స్ లో కాకుండా ఆమెను తెర మీద ఎప్పుడు చూస్తామంటూ ఆడియన్స్ ఆసక్తి చూపిస్తున్నారు.

అనుపమని పట్టించుకోరేంటి..?

అందాల అనుపమని టాలీవుడ్ లో పట్టించుకునే వారు కరువయ్యారు. అదేంటి ఎందుకలా అంటే.. కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది. అనుపమలోని ఈ మేకోవర్స్ కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చినా కొంతమందికి మాత్రం రుచించలేదు. అయినా సరే ఒకసారి ఇష్టపడ్డాక తప్పదు కదా అనుకుంటూ ఆమెని అభిమానిస్తూ వచ్చారు. అదేంటో అందం అభినయం రెండు ఉన్నా కూడా అంపమకి లక్ కలిసి రాలేదు. తెలుగులో సినిమాలు చేసినా కూడా స్టార్ స్టేటస్ అందుకోలేదు.కెరీర్ లో సినిమాలు పడుతున్నా కొద్దీ స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ అందుకోవాలి. కానీ అమ్మడి గ్రాఫ్ పడిపోతూ యువ హీరోలతో నటించే పరిస్థితి వచ్చింది. అఫ్కోర్స్ ఆ సినిమాలు కూడా పాపులారిటీ తెచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేదు. లాస్ట్ ఇయర్ తెలుగులో ఈగల్, టిల్లు స్క్వేర్ సినిమాలు చేసింది అమ్మడు. టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ పడినా కూడా అమ్మడికి తర్వాత పెద్దగా ఛాన్స్ లు రాలేదు.ప్రస్తుతం అమ్మడు పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తో ఆడియన్స్ లో ఆసక్తి కలిగేలా చేశారు. ఇక మరోపక్క కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ తో బిసన్ అనే సినిమా చేస్తుంది అమ్మడు. లాక్ డౌన్ అనే సినిమా కూడా చేస్తుంది అనుపమ. మలయాళంలో కూడా పెట్ డిటెక్టివ్ సినిమా చేస్తుంది అనుపమ. దానితో పాటు జె.ఎస్.కె ట్రూత్ షల్ ఆల్వేస్ అనే సినిమా చేస్తుంది.తమిళ, మళయాళ భాషల్లో పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అనుపమని పట్టించుకోవట్లేదు. రీసెంట్ గా డ్రాగన్ సినిమాతో తమిళంతో పాటు తెలుగులో కూడా సక్సెస్ అందుకుంది అనుపమ పరమేశ్వరన్. ఐతే టాలీవుడ్ లో అమ్మడికి ఛాన్స్ లు రాకపోవడానికి కారణం ఏంటన్నది తెలియట్లేదు. ఏది ఏమైనా అనుపమ విషయంలో తెలుగు మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారు అన్నది తెలియదు కానీ అనుపమ ఫ్యాన్స్ మాత్రం ఆమెను మరిన్ని సినిమాల్లో చూడాలని కోరుతున్నారు. ఈమధ్య ధృవ్ తో ఆమె కిస్సింగ్ ఫోటో ఒకటి వైరల్ కాగా అది సినిమాలోది అంటూ హడావుడి చేసినా అసలు విషయం ఏంటన్నది మాత్రం తెలియలేదు. ఐతే కోలీవుడ్ లో మాత్రం అనుపమ వరుస ఛాన్స్ లతో అదరగొట్టేస్తుంది.

నానికి గోల్డెన్ ఛాన్స్..హిట్ అంటే ఇక అంతే!

నేచురల్ స్టార్ నానికి ఎక్కడో మచ్చున్నట్టుంది.. అందుకే తను ఏది చేసినా కలిసొస్తోంది. టైమ్ కూడా అనుకూలంగా నడుస్తోంది. ఇటు హీరోగా, అటు నిర్మాతగానూ వరుసగా విజయాలు సాధిస్తూ టాలెంటెడ్ హీరోగానే కాకుండా అభిరుచిగల నిర్మాతగానూ మంచి పేరు తెచ్చుకుంటున్నారు. దీనికి నిదర్శనమే ఇటీవల నాని ప్రజెంటర్‌గా వ్యవహరించిన కోర్ట్ మూవీ సూపర్ హిట్ కావడం. తక్కువ బడ్జెట్‌లో నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.60 కోట్లు రాబట్టడం అంటే మామూలు విషయంకాదు.ఇలా హీరోగా, నిర్మాతగా మాంచి జోరుమీదున్న హీరో నాని ప్రస్తుతం హిట్ థర్డ్ ఇన్‌స్టాల్‌మెంట్ హిట్ ద థర్డ్ కేస్‌లో నటించాడు. క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ మూవీని శైలేష్ కొలను తెరకెక్కించారు. హిట్ ఫ్రాంచైజీలో వస్తున్న మూడవ సినిమా కావడం, ఇందులో నాని నటించి నిర్మించడంతో సహజంగానే ఈ మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు ఏమాత్రంతీసిపోని స్థాయిలో హిట్ 3ఉండనుందని ట్రైలర్‌తో హింట్ ఇచ్చేశారు.ఇప్పటి వరకు వచ్చిన క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్‌లకు పూర్తి భిన్నంగా హిట్ 3ఉంటుందని ఇప్పటికే ట్రైలర్‌తో ప్రేక్షకులకు, అభిమానులకు క్లారిటీ వచ్చేసింది. ఇదిలా ఉంటే ఈ మూవీ మే 1న సమ్మర్ ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతోంది. అయితే ఈ సమయంలో మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర, ప్రభాస్ ది రాజాసాబ్, పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ హరి హర వీరమల్లు వంటి భారీ సినిమాలు రిలీజ్ అవుతాయని అంతా భావించారు. మేకర్స్ కూడా సమ్మర్‌లో ఈ మూవీస్‌ని రిలీజ్ చేస్తామంటూ రిలీజ్ డేట్‌లు కూడా ప్రకటించడంలో ఈ సమ్మర్ సమరం రసవత్తరంగా ఉంటుందని అంతా భావించారు.కానీ అనూహ్యంగా ఇవేవీ సమ్మర్‌లో రిలీజ్ కావడం లేదని రేస్ నుంచి తప్పుకోవడంతో హీరో నానికి గోల్డెన్ చాన్స్ లభించింది. పెద్ద స్టార్ల సినిమాలేవీ పోటీలో లేకపోవడం, తన సినిమా మాత్రమే బరిలో ఉండటంతో లక్కంటే నానిదే అని ట్రేడ్ వర్గాలు కామెంట్ చేస్తున్నాయి. స్టూడెంట్స్ ఎగ్జామ్స్ అయిపోయాయి. దాదాపు తెలంగాణ టెన్త్ రిజల్ట్ తప్ప అన్ని రిజల్ట్ వచ్చేశాయి. మే 30న తెలంగాణ టెన్త్ రిజల్ట్ రాబోతున్నాయి. దీంతో స్టూడెంట్స్ ఫ్రీఅయిపోయి రిజల్ట్ వచ్చి ఖుషీలో ఉంటారు.ఇది మే 1న విడుదల కానున్న నాని సినిమాకు బిగ్గెస్ట్ అడ్వాంటేజ్ అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే భారీ స్థాయిలో ఓపెనింగ్స్‌ని రాబట్టడం ఖాయమని ట్రేడ్ టాక్. ఇక ఈ మూవీ రిలీజైన 30 రోజుల తరువాత అంటే మే 30న విజయ్ దేవరకొండ కింగ్‌డమ్ రిలీజ్ కానుంది. దీంతో నాని హిట్ 3 వసూళ్లకు 30 రోజుల వరకు ఎలాంటి బ్రేక్ ఉండదు. తొలి రోజే హిట్ సినిమాకు హిట్ టాక్ మొదలైతే కలెక్షన్స్‌కు అడ్డుకట్టవేయడం కష్టం అని, అయితే ఇలాంటి గోల్డెన్ ఛాన్స్‌ని నాని ఎలా యుటిలైజ్ చేసుకుంటాడోనని ట్రేడ్ వర్గాలు కామెంట్ చేస్తున్నాయి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM